

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 18-12-2024 | సంపుటి - 21 | సంచిక -241 | రూ : 4 | పేజీలు: 8

# జమిలికి తొలి అడుగు

- లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం
- తీవ్రంగా వ్యతిరేకించిన ఇండియా కూటమి పార్టీలు
- బిల్లులు ప్రవేశపెట్టడానికి ఓటింగ్ నిర్వహణ
- అనుకూలంగా 269.. వ్యతిరేకంగా 198 ఓట్లు
- జేపీసీకి బిల్లులు పంపిస్తామన్న కేంద్ర సర్కార్



న్యూఢిల్లీ, డిసెంబర్ 17: లోక్‌సభతో పాటు అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే దిశగా కీలక అడుగు పడింది. జమిలి ఎన్నికలకు వీలు కల్పించే రెండు బిల్లులను మంగళవారం కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అంతకుముందు బిల్లులు ప్రవేశపెట్టడంపై 90 నిమిషాల పాటు సభలో చర్చ జరిగింది. జమిలి బిల్లులను ప్రవేశపెట్టడం కోసం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇచ్చిన తీర్మానంపై స్పీకర్ ఓం బిర్లా ఓటింగ్ నిర్వహించగా 269 మంది జమిలి బిల్లులకు మద్దతునిచ్చారు. 198 మంది వ్యతిరేకించారు. దీంతో అర్జున్‌రామ్ మేఘ్వాల్ సభలో రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. ఇందులో ఒకటి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు కాగా, మరొకటి కేంద్ర పాలిత ప్రాంతాల సవరణ బిల్లు. ఈ బిల్లులను జేపీసీకి పంపుతూ బుధవారం తరువాయి 2లో



# కనీస మద్దతు ధరకు చట్టబద్ధత

- రుణ మాఫీ కోసం పథకం
- వ్యవసాయ కార్మికుల కోసం జాతీయ కమిషన్
- జీవన వ్యయానికి అనుగుణంగా 'ఉపాధి' వేతనాలు
- కేంద్రానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల సిఫారసు

న్యూఢిల్లీ : పంటలకు అందిస్తున్న కనీస మద్దతు ధరలకు (ఎంఎస్‌పి) చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని వ్యవసాయం, పశుసంవర్ధకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని అన్నదాతలు, పలు రైతు సంఘాలు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కోరుతూ శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద రైతులు ఆందోళన నిర్వహిస్తున్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ సిఫారసు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, జలంధర్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చెన్నీ నేతృత్వంలోని కమిటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించిన గ్రాంట్ల డిమాండ్లపై లోక్‌సభకు తన తొలి నివేదికను అందజేసింది. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పించాలన్న సిఫార్సును తన నివేదికలో కమిటీ చేర్చిందని లోక్‌సభ సచివాలయం ఓ ప్రకటనలో తెలిపింది. 'దేశంలో వ్యవసాయ సంస్కరణలు, రైతుల సంక్షేమం కేంద్రంగా జరుగుతున్న చర్చలో ఎంఎస్‌పీల అమలు కేంద్ర బిందువుగా తరువాయి 2లో

# ఏడాదిలో కాంగ్రెస్ 1.23 లక్షల కోట్ల అప్పు



- అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన ఆర్థిక మంత్రి భట్టి
- ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో రూ. 51,277.71 కోట్లు
- ఎఫ్ఆర్‌బీఎం యేతర రుణాలు మరో రూ. 62 కోట్లు
- రూ. 10,099.70 కోట్లకు చేరిన ఇతర రుణాలు

హైదదరాబాద్, డిసెంబర్ 17 : తమ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1.23 లక్షల కోట్ల అప్పు చేసినట్టు శాసనసభ సాక్షిగా ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రశ్నకు గానూ ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో తీసుకున్న రుణాలెన్ని? దాని పరిధిలోకి రాకుండా తీసుకున్న రుణాలెన్నో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తరువాయి 2లో

# వాళ్లు చెయ్యరు.. ఇతరుల్ని చెయ్యనివ్వరు..!

- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ధ్వజం

జైపూర్: రైతులకు అండగా ఉంటామంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నేతలు.. వాస్తవానికి అన్నదాతల కోసం ఏమీ చేయలేదని, ఇతరులను కూడా చేయనివ్వరని ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రాల మధ్య జలవివాదాలను పరిష్కరించడానికి బదులుగా ఆ పార్టీ రెచ్చగొడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరికి ఈస్టర్న్ రాజస్తాన్ కెనాల్ ప్రాజెక్టు (ఈఆర్‌సీపీ) ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈఆర్‌సీపీ అసంపూర్తిగా ఇంతకాలం నిలిచిపోవడానికి కాంగ్రెస్సే కారణన్నారు. చంబల్ నదీ పరివాహక ప్రాంతం నుంచి రాజస్తాన్‌లోని 13 జిల్లాలకు నీటిని అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. 'నీటి వివాదాలకు పరిష్కారం వెదకాలని కాంగ్రెస్ ఏనాడూ భావించలేదు. మన నదుల్లోని నీరు సరిహద్దులు దాటి వెళుతోంది. కానీ, మన రైతులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. దీనికి పరిష్కారం చూపడం ఇష్టం లేని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాల మధ్య నీటి పంపకం వివాదాలను ప్రేరేపిస్తోంది' అని ఆయన అన్నారు. రాజస్తాన్‌లోని బీజేపీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం జైపూర్‌లో ఏర్పాటైన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ పైవ్యాఖ్యలు చేశారు. ఈ తరువాయి 2లో



# సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసు

- మీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయొద్దు?
- 10 రోజుల్లో వివరణ ఇవ్వండి
- థియేటర్ యాజమాన్యాన్ని ఆదేశించిన సీపీ ఆనంద్

2లో




హైదరాబాద్ సిటీ/రాంగోపాల్‌పేట్ /పంజాగుట్ట, డిసెంబరు 17: పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా ఈ నెల 4న సంధ్య థియేటర్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఆ థియేటర్ యాజమాన్యానికి నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తరువాయి 2లో



# ఇంటర్ ప్రశ్నాపత్రాలకు ఆన్‌లైన్ రక్షణ

- పరీక్షకు గంట ముందు ప్రిన్సిపల్ లాగిన్‌లో విడుదల
- గతేడాది విధానాన్నే కొనసాగిస్తున్న ఇంటర్ బోర్డు

అమరావతి: ఇంటర్మీడియట్ అర్ధ వార్షిక పరీక్షల నిర్వహణకు బోర్డు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. పరీక్ష పేపర్లు ఎక్కడా బయటకు రాకుండా గతేడాది అనుసరించిన విధానాలనే అమలు చేశారు. పరీక్షకు గంట ముందు ఇంటర్మీడియట్ బోర్డు నుంచి సంబంధిత జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ లాగిన్‌కు ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్నారు. వెంటనే ప్రిన్సిపల్ తరువాయి 2లో

# రైతుబీమా కోసం 'చావు' తెలివి!

- బతికుండగానే డెత్ సర్టిఫికెట్
- ఇద్దరు రైతుల పథకం.. బీమా సొమ్ము స్వాహా

మెదక్, డిసెంబరు 17 : ఇద్దరు మహిళలు రైతుబీమా సొమ్ము రూ.5 లక్షలు పొందేందుకు పథకం వేశారు. భర్త చనిపోయినట్లుగా నకిలీ పత్రాలు సృష్టించారు. రైతుభరోసా కింద రూ.5 లక్షల చొప్పున ఆ ఇద్దరు మహిళలకు స్వాహా చేశారు. మెదక్ జిల్లా రూరల్ మండ లం గుట్టకిందిపెల్లె లో మూడేళ్ల క్రితం ఒకరు, ఏడాది క్రితం మరొకరు రైతుభరోసా పథకం కోసం ఇలా చావు తెలివితేటలు ప్రదర్శించారు. ఇది.. తాజాగా జరుగుతున్న కులగణన సర్వేతో బట్టబయలైంది. సర్వేలో భాగంగా కుటుంబసభ్యుల వివరాల నమోదు తరువాయి 2లో




# ప్రజావాణిలో ఫిర్యాదులు.. అధికారుల పరుగులు

- హైదరాబాద్‌లోని కైత్లాపూర్‌లోని హౌసింగ్ బోర్డు స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేత
- కాం... కేంద్ర మంత్రి నిర్మల నిప్పులు
- రాజ్యసభలో వాడీవేడిగా రాజ్యాంగ చర్చ..

2లో



# జమిలికి తొలి అడుగు

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానం చేసే అవకాశం ఉంది.

**జేపీసీకి పంపిస్తాం: అమిత్ షా**

జమిలి ఎన్నికల బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కి పంపించనున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ప్రారంభ దశలోనే ఈ బిల్లులపై విస్తృత చర్చలు జరగాలని ప్రధాని చెప్పినట్టు తెలిపారు. జేపీసీ ఇచ్చే నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన తర్వాత మళ్లీ పార్లమెంటులో చర్చించవచ్చని ఆయన పేర్కొన్నారు. కాగా, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టు ఈ బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి కాదని అర్జున్‌రామ్ మేఘ్వాల్ పేర్కొన్నారు.

* **నియంతృత్వాన్ని తీసుకొచ్చే ప్రయత్నం: ప్రతిపక్షాలు**

జమిలి ఎన్నికల బిల్లులను ఇండియా కూటమి పార్టీలు, ఎంఐఎం తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ బిల్లులను ప్రవేశపెట్టడం దేశంలో నియంతృత్వాన్ని తీసుకువచ్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నమేనని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ ఆరోపించారు. ఈ బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం లేదా పార్లమెంటు కింద ఉండవని, ఈ బిల్లులు రాష్ట్రాల అసెంబ్లీల స్వతంత్రతను లాగేసుకుంటున్నాయని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. ఇది ఏమాత్రం ఎన్నికల సంస్కరణ కాదని, కేవలం ఒక వ్యక్తి కోరిక, కలను నెరవేర్చడమేనని అన్నారు. ఎన్డీఏయేతర పార్టీల్లో వైసీపీ మాత్రమే జమిలి బిల్లులకు మద్దతు ఇచ్చింది.

* **దేశంలో జమిలి ఎన్నికల చరిత్ర..**

దేశంలో జమిలి ఎన్నికల ఆలోచన ఇప్పటిది కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. జమిలి ఎన్నికలపై కేంద్రం మంగళవారం అధికారిక వివరణ ఇచ్చింది. రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టిన తర్వాత 1951 52, 1957, 1962, 1967లో లోక్‌సభ, అన్ని అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. 1968, 1969లో పలు రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేండ్లకు ముందే రద్దు కావడం వల్ల జమిలి ఎన్నికలకు ఆటంకం ఏర్పడింది. 1970లో నాలుగో లోక్‌సభ కూడా ముందే రద్దు కావడంతో 1971లో ఎన్నికలు జరిగాయి. ఐదో లోక్‌సభ వ్యవధిని ఎమర్జెన్సీ కారణంగా 1977 వరకు పొడిగించారు.

# ఏడాదిలో కాంగ్రెస్ నిర్వాకం 1.23 లక్షల కోట్ల అప్పు

(మొదటిపేజీ తరువాయి)

హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద, కే సంజయ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్ర శ్నించారు. దీనికి భట్టి సమాధానం ఇస్తూ, 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ రుణాలు, ప్రభుత్వేర రంగాలకు ఇచ్చిన గ్యారెంటీల వివరాలు వెల్లడించారు. నవంబర్ 30 వరకు ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న రుణాలు రూ. 51,277.71 కోట్లు అని, కార్పొరేషన్లు, ఎస్పీవీలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం యేతర రుణాలు రూ. 61,991.14 కోట్లు అని, ఇతర రుణాలు రూ. 10,099.70 కోట్లు అని తెలిపారు. తమ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధిని దాటి అప్పులు చేయబోదని చెప్పారు.

**ఇప్పుడే చెల్లించమనాలా?**

అప్పులపై చర్చ సందర్భంగా భట్టి మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. వచ్చే 30 ఏండ్లలో వసూలయ్యే జీఎస్టీని ఇప్పుడే తమకు ఇచ్చేసి ఆ తర్వాత నింపాదిగా దానిని వసూలు చేసుకోవాలని అదానీ, అంబానీలను కోరితే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సభ్యులు 'రేవంత్‌అదానీ భాయ్‌భాయ్' అని నినాదాలు చేశారు.

**మరో 1,500 కోట్ల రుణం**

కాంగ్రెస్ సర్కారు మంగళవారం ఆర్బీఐ నుంచి మరో రూ.1,500 కోట్ల రుణం తీసుకున్నది. రూ.1000 కోట్ల విలువైన ఒక బాండ్‌ను 23 ఏండ్ల కాలానికి, రూ.500 కోట్ల విలువైన బాండ్‌ను 22 ఏండ్ల కాలానికి ఆర్బీఐకు జారీచేసి ఈ రు ణం పొందింది. ఈ విషయాన్ని ఆర్బీఐ మంగళవారం వెల్లడించింది. ఇప్పటివరకు ఒక్క ఆర్బీఐ నుంచే రూ. 55,618 కోట్ల అప్పు సమీకరించుకున్నది. నిరుడు డిసెంబర్ 12న ఆర్బీఐ నుంచి రూ.500 కోట్లతో మొదలుపెట్టిన ప్రభుత్వం తాజాగా ఇపుడు మరో రూ.1,500 కోట్ల రుణం తీసుకున్నది.

# కనీస మద్దతు ధరకు చట్టబద్ధత

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నదని కమిటీ అభిప్రాయపడింది. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పిస్తే దేశంలో రైతుల ఆత్మహత్యలను తగ్గించవచ్చునని పేర్కొంది. రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడం, మార్కెట్‌లో నెలకొంటున్న అస్థిర పరిస్థితుల నుండి వారికి రక్షణ కల్పించడం, రుణ భారాన్ని తగ్గించడం ద్వారా ఆత్మహత్యల నుండి రైతులను కాపాడవచ్చు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పించాలని కమిటీ సిఫారసు చేసింది' అని లోక్‌సభ సచివాలయం ఆ ప్రకటనలో వివరించింది.

* **రుణమాఫీకి సిఫారసు**

రైతుల ఇక్కట్లకు, ఆత్మహత్యలకు రుణభారమే కారణమని అభిప్రాయపడిన కమిటీ... అన్నదాతలు, వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేసేందుకు ఓ పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచించింది. 202122, 202425 మధ్యకాలంలో వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు అధిక కేటాయింపులు జరిపినప్పటికీ కేంద్ర ప్రణాళికా వ్యయంలో ఈ శాఖ వాటా 3.53 శాతం (202021) నుండి 2.54 శాతానికి (202425) తగ్గిపోయిందని కమిటీ అందజేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్పాదకతను మెరుగుపరచడానికి వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కమిటీ కోరింది. పిఎం కిసాన్ పథకానికి అందిస్తున్న వార్షిక మద్దతును రూ.6,000 నుండి రూ.12,000కు పెంచాలని కూడా సిఫారసు చేసింది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అందేలా చూడడానికి సాధ్యమైనంత త్వరగా జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, దీనివల్ల వారికి లభించాల్సిన హక్కులు దక్కుతాయని కమిటీ తెలిపింది.

* **పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా లేని 'ఉపాధి' వేతనాలు**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) వేతనాలు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా లేవని పార్లమెంటరీ ప్యానెల్ తెలిపింది. ఎంజిఎన్ఆర్ఇజిఎపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్ మంగళవారం తన నివేదికను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్పించింది. ఈ పథకం కింద 2008 నుంచి చెల్లిస్తున్న వేతనాలపై ప్యానెల్ అధ్యయనం చేసింది. ఎంజిఎన్ఆర్ఇజిఎ పనులను కార్మికుల 'చివరి ప్రయత్నం', ఫాల్ బ్యాక్ ఎంపిక అని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పేర్కొనడాన్ని ప్యానెల్ ఖండించింది. 'ఇలాంటి పేర్లతో తక్కువ వేతనాలు, ఆలస్యంగా చెల్లింపులు చేయడం కార్మికుల్ని నిరుత్సాహపరుస్తుంది. మెరుగైన వేతనాలు ఇచ్చే ప్రాంతాలకు వలస, పనికోసం వెళ్లడానికి ప్రేరేపిస్తుంది' అని ప్యానెల్ పేర్కొంది. ఉపాధి వేతనాల స్థిరీకరణ కోసం ఇప్పటి వరకూ బేస్ రేట్‌ను సవరించలేదని ప్యానెల్ విమర్శించింది. వినియోగదారుల ధరల సూచిక (సిపిఐఎఎల్) ఆధారంగా బేస్ రేట్‌కు ఇంక్రిమెంటల్ విలువను జోడించాలని పేర్కొంది. బేస్‌రేటును సవరించడంపై అడిగిన ప్రశ్నకు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి నిర్దిష్ట ప్రతిస్పందన లేదా సిఫారసు లేకపోవడాన్ని ప్యానెల్ తప్పుపట్టింది. 'ఇటువంటి ముఖ్యమైన సిఫార్సుపై మౌనంగా ఉండటం, నిర్దిష్ట సమాధానం ఇవ్వకుండా దాటవేయడం 'ఉపాధి హామీ' మెరుగుదల కోసం నిర్వహిస్తున్న నిరంతర ప్రయత్నాలను బలహీనపరుస్తుంది' అని ప్యానెల్ పేర్కొంది.

# సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసు

(మొదటిపేజీ తరువాయి)

షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందగా ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడి.. ఇంకా కోలుకోలేదు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగిందని, థియేటర్ లైసెన్సు ఎందుకు రద్దు చేయకూడదో తెల పాలని నోటీసులో పేర్కొన్నారు. పది రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రీమియర్ షోకు హీరో, హీ రోయిన్ రావొద్దని, వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని చిక్కడపల్లి పోలీసులు థియేటర్ యాజమాన్యానికి ముందుగానే తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. పక్కపక్కనే రెండు థియేటర్లు, ఆ ప్రాంతంలో రెస్టారెంట్లు ఉండడం వల్ల రద్దీ ఎక్కువగా ఉంటుందని, శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని చెప్పినా థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అల్లు అర్జున్ ఓపెన్ టాప్ వాహనంలో అభివాదం చేసుకుంటూ రావడంతో తొక్కిసలాట జరిగి.. ఓ కుటుం బం చిన్నాభిన్నమైందని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ప్రభుత్వం తరఫున సీపీ ఆనంద్.. ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా, సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్‌తో కలిసి మంగళవారం కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. వైద్యులతో మాట్లాడారు. అనంతరం క్రిస్టీనా మాట్లాడుతూ శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, చికిత్సకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం నుంచి అందిస్తామని చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామన్నారు.

**శ్రీతేజకు తగ్గిన జ్వరం**

శ్రీతేజకు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)లోనే వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నామని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యులు చేతన్ ఆర్. ముందాడ, విష్ణు తేజ్‌పుడి తెలిపారు. మంగళవారం సాయంత్రం హెల్త్ బులెటిన్‌ను విడు దల చేశారు. శ్రీతేజకు ఇంతకుముందు అడపాదడపా జ్వరం వస్తుండేదని, ఇప్పుడు రావడంలేదని పేర్కొ న్నారు. అతని వైటల్ పారామిటర్స్ స్థిరంగా ఉన్నా యని, ట్యూబ్ ద్వారా ఆహారం బాగానే తీసుకుంటు న్నాడని వివరించారు. కాగా, పుష్ప సినిమా లాభాల్లో 10ు శ్రీతేజ కుటుంబానికి ఇవ్వాలని ఎమ్మెల్సీ తీన్మా ర్ మల్లన్న డిమాండ్ చేశారు. శ్రీతేజ ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి వచ్చిన ఆయన మీడియాతో మా ట్లాడుతూ భవిష్యత్తులో ప్రీమియర్ షోలకు అనుమ తివ్వొద్దని శాసనమండలిలో చర్చిస్తానన్నారు. మరో వైపు.. జనసేన పార్టీకి అల్లు అర్జున్ ఎంతో నష్టం చేశారని సినీ దర్శకుడు వారణాసి సూర్య ఆరోపించా రు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలా టలో ఒక మహిళ మృతిచెందినా, ఆమె కుమారుడు ఐసీయూలో చికిత్స పొందుతున్నా వారి కుటుంబాన్ని అల్లు అర్జున్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

**10కి చేరిన అరెస్టుల సంఖ్య**

హైదరాబాద్ సిటీ/చిక్కడపల్లి: సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు మంగళ వారం మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిసింది. దీంతో ఇప్పటివరకు అరెస్టు చేసిన నిందితుల సంఖ్య పదికి చేరింది. మరో ఆరుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

## రైతుబీమా కోసం 'చావు' తెలివి!

(మొదటిపేజీ తరువాయి)

కోసం అధికారులు వెళ్లినప్పుడు ఆ ఇద్దరు మహిళలు రైతుబీమా కింద లబ్ధి పొందినట్లుగా చెప్పడం, దీనిపై స్థానికులు కొందరు చనిపోయారంటున్న ఆ రైతులు బతికే ఉన్నట్లుగా అధికారులకు సమాచారం అందించడంతో గుట్టు రట్టయింది. గుట్టకిందిపల్లెకు చెందిన పిట్ల శ్రీనివాస్, ఎలిగేటి మల్లేశం బతికున్నా చనిపోయినట్లుగా వారి కుటుంబసభ్యులు నకిలీపత్రాలు సృష్టించారు. తన భర్త శ్రీనివాస్ 2021 మే 22న చనిపోయినట్లు అతడి భార్య జ్యోతి అప్పటి పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ నుంచి డెత్ సర్టిఫికెట్ తీసుకొని రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకుంది. అదే సంవత్సరం జూలై 26న రైతుబీమా కింద రూ.5లక్షలను జ్యోతికి అందజేశారు. ఇక 2023 ఫిబ్రవరి 7న మల్లేశం చనిపోయినట్లు అతడి భార్య శేఖవ్వ, పంచాయతీ కార్యదర్శి నరేందర్‌కు దరఖాస్తు చేసుకొని డెత్ సర్టిఫికెట్ పొందింది. అదే ఏడాది మార్చి 29న ఆమెకు రూ. 5 లక్షలను అధికారులు అందజేశారు. జనరల్ ఇన్సురెన్స్ కింద దరఖాస్తు చేసుకొని రూ.2లక్షల చొప్పున సొమ్మునూ ఆ మహిళలు క్లెయిమ్ చేసుకున్నారు. కాగా ఈ అక్రమాలపై తమకు ఈనెల 14న సమాచారం అందిందని, విచారణ చేపట్టగా మృతిచెందారని చెబుతున్న పిట్ల శ్రీనివాస్, ఎలిగేటి మల్లేశం బతికే ఉన్నట్లు తేలిందని పోలీసులు వెల్లడించారు. అప్పట్లో రాజ్‌పల్లి క్లస్టర్ పరిధిలో పని చేసే ఏఈవో భార్గవి, విచారణ చేశారని, ఆ తర్వాతే రైతుబీమాకు ఆమె సిఫారసు చేసినట్లు మంగళవారం పోలీసుల విచారణలో తేలింది. నిందితులు పిట్ల జ్యోతి, శేఖవ్వలపై కేసు నమోదు చేసినట్లు మెదక్ రూరల్ పోలీసులు తెలిపారు.

## వాళ్లు చెయ్యరు.. ఇతరుల్ని చెయ్యనివ్వరు..!

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా ఆయన రూ.46,300 కోట్ల విలువైన ఇంధనం, రహదారులు, రైల్వేలు, జల సంబంధం 24 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గుజరాత్ సీఎంగా ఉండగా నర్మదా నదీ జలాలను సద్వినియోగం చేసుకునేలా పలు ప్రాజెక్టులను తలపెడితే కాంగ్రెస్, కొన్ని ఎన్జీవోలు వాటిని అడ్డుకునేందుకు అనేక విధాలుగా ప్రయత్నించాయన్నారు.

## ఇంటర్ ప్రశ్నాపత్రాలకు ఆన్‌లైన్ రక్షణ

(మొదటిపేజీ తరువాయి)

పాస్‌వర్డ్‌తో ఆన్‌లైన్‌లోని ప్రశ్నాపత్రాలను ప్రింట్ తీసి విద్యార్థులకు అందించేలా ఏర్పాట్లు చేశారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు యూనిట్ టెస్టులు, క్వార్టర్లీ పరీక్షలను ఇదే విధానంలో నిర్వహించగా, మంగళవారం నుంచి ప్రారంభమైన అర్ధ వార్షిక పరీక్షలకు కూడా ఇదే విధానం అమలు చేశారు. దీంతో ఎక్కడా లీక్ అనే సమస్యలు గానీ, ప్రశ్నాపత్రం బయటకు వెళ్లడం గానీ జరగదని బోర్డు అధికారులు చెబుతున్నారు. గత నాలుగేళ్లలో నిర్వహించిన ఇంటర్ పరీక్షలకు ప్రశ్నాపత్రాలను ఆన్‌లైన్‌లోనే బోర్డు నుంచి గంట ముందు ప్రిన్సిపల్‌కు పంపిస్తే ప్రింట్ తీసి విద్యార్థులకు అందించేవారు. కాగా, విద్యార్థుల మార్కులను సైతం ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ఈ ఏడాది నుంచి అమల్లోకి తెచ్చారు. గతంలో పబ్లిక్ పరీక్షలు మినహా, మిగిలిన పరీక్షల మార్కులను మాన్యువల్‌గా సంబంధిత కళాశాలలోనే నమోదు చేసేవారు, కానీ ఈసారి పరీక్షలు పూర్తయిన తర్వాత మార్కుల నమోదుకు విద్యార్థి వివరాలతో ప్రత్యేక ఆన్‌లైన్ ఫార్మేట్ అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంతో విద్యార్థి రాసిన అన్ని పరీక్షల వివరాలు, ప్రతిభా స్థాయి ఉన్నతాధికారులు కూడా పరిశీలించే అవకాశం కల్పించారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు.. అధికారుల పరుగులు

హైదరాబాద్ : కొన్నేళ్లుగా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రేటర్ పరిధిలోని పలుప్రాంతాల్లోని గృహ నిర్మాణ సంస్థ(హౌసింగ్ బోర్డ్) స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. తాజాగా ప్రభుత్వానికి ఫిర్యాదులు వస్తుండటంతో అధికారులు పరుగులు పెడుతున్నారు. ఖాళీ స్థలాల వేలానికి ప్రభుత్వం అనుమతించటంతో అక్రమార్కుల బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. పరిసర ప్రాంతాల ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రజావాణి నుంచి వాటిని హౌసింగ్ బోర్డు కార్యాలయానికి పంపుతున్నారు. తీసుకున్న చర్యలపై నివేదికలు ఇవ్వాల్సి ఉండటంతో అధికారులు ఆఘమేఘాల మీద ఆయా ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. కబ్జాలను నిర్ధారిస్తే తొలగిస్తున్నారు. కూల్చివేతలు చేపట్టకుండా మమ అనిపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ కరవు**

ఖాళీగా ఉన్న ప్లాట్లకు ప్రహరీ నిర్మాణంలో అధికారుల పర్యవేక్షణ కొరవడుతోందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. టెండర్లు నిర్వహించి గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. బోర్డు రికార్డుల మేరకు విస్తీర్ణాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో కొలతలువేసిన తర్వాత గోడలను నిర్మించాల్సిఉంది. పర్యవేక్షణ లేకకొన్ని ప్రాంతాల్లో పది నుంచి పదిహేను అడుగుల విస్తీరం తగ్గించి నిర్మిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్‌లో సుమారు 22 ప్రాంతాల్లో ప్రహరీల నిర్మాణం చేపట్టారు. తగ్గించి నిర్మించడంతో బోర్డు భారీగా నష్టపోతోందని వారు చెబుతున్నారు.

**విక్రయానికిః విధి విధానాలు...**

హౌసింగ్ బోర్డు పరిధిలోని ఖాళీ స్థలాలు (ప్లాట్లు), నివాసాల (ఫ్లాట్లు) విక్రయానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అధికారులు కసరత్తు ముమ్మరం చేస్తున్నారు. ఖాళీ స్థలాలకు ప్రహరీల నిర్మాణం జనవరి చివరి నాటికి పూర్తిచేయాలని నిర్ణయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్లాట్లు, ఫ్లాట్లను వేలం ద్వారా విక్రయించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నారు. వాటిలో కొన్నింటిని గతంలో వేలం నిర్వహించినా అమ్ముడుపోలేదు. అప్పట్లో ఎందుకు విక్రయం కాలేదన్న అంశంపై దృష్టి సారించినట్లు ఓ అధికారి సోమవారం 'ఈనాడు'తో చెప్పారు. వేలం నాటికి పరిస్థితులను చక్కదిద్దటమో లేదా ఆయా స్థితులకు అనుగుణంగా ధరలు నిర్ణయించటమో చేయాల్సి ఉందని వివరించారు.

# జూలై తర్వాత కట్టిన అక్రమ నిర్మాణాలు కూల్చేస్తాం!

హైదరాబాద్ సిటీ/కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబరు 17 : 'హైడ్రా ఆవిర్భవించిన జూలై 2024 తర్వాత చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తప్పకుండా కూల్చివేస్తాం. అదే సమయంలో ప్రభుత్వ విభాగాల అనుమతి తీసుకొని నిర్మించిన, ఇప్పటికే నివాసముంటున్న భవనాల జోలికి మాత్రం వెళ్లబోం' అని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. వాణిజ్య నిర్మాణాలకు ఈ నిబంధన వర్తించదని, జూలై 2024 కంటే ముందు చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన నివాసేతర నిర్మాణాలను తొలగిస్తామని పేర్కొన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని ఖైతలాపూర్ కాముని చెరువు, మైసమ్మ చెరువులను ఆయన సందర్శించారు. కాముని చెరువును నిర్మాణ రంగ వ్యర్థాలు, మట్టితో నింపుతున్నారని, అనుసంధాన కాలువలను కబ్జా చేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. చెరువును ఆనుకొని ఉన్న రాఘవేంద్ర కాలనీ వాసులతో ఆయన మాట్లాడారు. కాముని చెరువు నుంచి మైసమ్మ చెరువుకు వచ్చే వరద కాలువ మళ్లించి వాసవి సంస్థ భవనాలు నిర్మిస్తున్నదని, దీంతో దిగువన ఉన్న సఫ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ బస్తీలు వర్షాకాలంలో మునిగిపోతాయని, భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

## వైద్య ఖర్చులకు దాతలు సహాయం అందించండి



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: వైద్య ఖర్చులకు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలనీ ముస్తాబాద్ మండలం నామ పూర్ గ్రామానికి చెందిన జీనుక బాలరాజు కుటుంబ సభ్యులు కోరారు. జినుక బాలరాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తమది నిరుపేద కుటుంబమని, రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితులని, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ వద్ద వైద్య ఖర్చులకు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, దాతలు తమ ఆర్థిక పరిస్థితిని గమనించి వైద్య ఖర్చులకు సహాయం అందించాలని కోరారు. సహాయం చేయదలచిన దాతలు 7730973954 నెంబర్కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహాయం అందించాలని కోరారు.

## ట్రేడింగ్ యాప్స్ వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలి

- **ముస్తాబాద్ ఎస్ఐ గణేష్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఆన్‌లైన్ ట్రేడింగ్ కోసం యాప్స్ వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్రీ ట్రేడింగ్‌టిప్స్, ఇన్వెస్టిమెంట్ పాఠాల ట్రాప్‌లో పడొద్దని, యాప్స్ డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని సూచించారు. ఇవాళ పెట్టుబడి పెడితే రేపు రెట్టింపు అవుతుందంటే నమ్మొద్దని సూచించారు. అత్యాశకు వెళ్లి ఖాతాలు ఖాళీ చేసుకోవద్దని, వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల్లో వచ్చే ప్రకటనలను నమ్మవద్దని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా వాటి బారీన పడకుండా ఉండవచ్చని తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి

* **ఆల్వీన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆల్వీన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు , సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా కొంతమేర పూర్తిచేసామని, మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని రానున్న పది రోజులలో పూర్తిచేసి వాహనదారులకు వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గురుగోవింద్ సింగ్ నగర్ కాలనీకి చెందిన కిరణ్ సింగ్ (35) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా రూ.5,000 ల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# లగచర్ల రైతుల పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

* **మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా మంగళవారం హైదర్ నగర్ మెయిన్ రోడ్ లో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ హైదర్ నగర్ మెయిన్ రోడ్ లో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన



అల్లుడి గురించి భూములు సేకరించాలని అనుకుంటే లగచర్ల రైతులు తమ భూమి ఇవ్వను అన్నందుకు అరెస్టు చేసి గత 40 రోజుల నుండి రైతులను జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ పెట్టి హింసించారన్నారు. గుండె నొప్పికి గురైతే వారి చేతికి సంకెళ్లు వేసి హాస్పిటల్ కి తీసుకొచ్చారని, వారిని దేశద్రోహుల లాగా చూస్తున్నారన్నారు. పదవులకు రాజీనామా చేసి ప్రాణాలకు తెగించి ఉద్యమం చేసి తెలంగాణ తెచ్చి తొలి ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ ని , అలాగే కేటీఆర్, హరీష్ రావు లను , బిఆర్ఎస్ నాయకుల పైన కేసులు పెట్టి అరెస్టు చేయించాలని చూడడం అవివేకానికి కి నిదర్శనమన్నారు. ఇవన్నీ ప్రజలుగమనిస్తున్నారని సంవత్సరం నుంచి అభివృద్ధి ఏమి చేయకపోగా విజయోత్సవ జరుపుకుంటున్నారని దానికి మీరు కట్టుబడి ఉంటే ఇప్పటికైనా ఏదైనా ఒక నియోజకవర్గంలో మీ శాసనసభ్యునీ రాజీనామా చేసి గెలిపించినట్లయితే ప్రజల ఆమోదం ఉందని గుర్తిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, నక్క శ్రీనివాస్, కలీం బాయ్, ఎర్రబెల్లి సతీష్ రావు, వెంకట్రావు, అభిబి బాయ్, షరీఫ్ బాయ్, అమిత్ బాయ్, సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,రఘు, కిషన్ రావు, లతీఫ్, ఆశు, సత్తార్, రామచందర్, శ్రీనివాస్, సదాశివరావు, రాంబాబు, ముక్తాయర్, బాబు, జకీర్, రవీందర్, నరసింహారెడ్డి, మోహన్ రావు, వాసు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బతుకు దెరువు మీద దెబ్బ కొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

- **25 తాటి చెట్లను కాల్చి, నరికిన ముగ్గురు వ్యక్తులు**





ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: బతుకు దెరువు మీద దెబ్బ కొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు విజ్ఞప్తి చేశారు. ముస్తాబాద్ పట్టణానికి చెందిన బాలసాని నారాయణ, బాలసాని బాలరాజు, నరేష్ అనే ముగ్గురు తమ పొలంలో ఉన్న 25 తాటి చెట్లను ఎలాంటి అనుతులు తీసుకోకుండా కాల్చి నరికారు. తాటిచెట్లను నరికి ఉపాధి కొల్పోయేలా చేసిన ముగ్గురిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు చేయగా, మంగళవారం సంఘటన స్థలాన్ని ఎక్సైజ్ పోలీసులు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ తమ బతుకు దెరువు ఈత, తాటి చెట్లని, అలాంటి వాటిని ఇలా నరికివేయడం సరైంది కాదని, తాటి చెట్ల నరికివేతతో తాము ఉపాధి కొల్పోమని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా ఉండేందుకు వీరిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండి లక్ష్మయ్య, బొంగోని రాములు, మద్దికుంట ఎల్లయ్య, గుండెల్లి రాములు, అక్కపల్లి రాజారాం, కొత్తపల్లి బాలయ్య, పెద్దూరి రంగయ్య, పెద్దూరి సత్తయ్య, వేముల రాజేశం, భూంపల్లి శ్రీను, అక్కపల్లి నారాయణ, అక్కపల్లి యాదగిరి, బొంగోని అయోధ్య, పెద్దూరి దేవేందర్, బొంగోని ఆంజనేయులు, బొంగోని రాజం, బాలసాని దేవరాజు, గుండెల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## రఘునాథపురం ను మండలం గా ప్రకటించాలి

* **అసెంబ్లీలో ప్రస్తావించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. అందుకు సంబంధించిన పూర్తి అర్హతలు రఘునాథపురంకు ఉన్నాయని, సంవత్సరంకు పైగా రఘునాథపురం తో పాటు 12 గ్రామాల ప్రజలు రిలే దీక్షలు నిర్వహించారని, గతంలో రఘునాథపురం ను మండలం గా ప్రకటిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో బీర్ల ఐలయ్య రఘునాథపురం మండలం పై ప్రస్తావన చేయడంతో రఘునాథపురం గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీలో లగచర్ల రైతుల గురించి మాట్లాడే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు

* **ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు**



శేరిలింగంపల్లి , (ప్రజాస్ఫూర్తి) : అసెంబ్లీలో లగచర్ల రైతుల గురించి మాట్లాడే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. మహంకాళి నగర్ కూడలి యందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కాపాడుకుంటే అక్రమ అరెస్టులు చేస్తారా అని అన్నారు. ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. లగచర్ల రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం దారుణం అని అన్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో లగచైర్ల రైతులను విడుదల చేసే వరకు పోరాడుతాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సీనియర్ నాయకులు రాములు గౌడ్, రామస్వామి, సాయి గౌడ్ , సురభి రమేష్ రావు, నాగేశ్వరరావు, జనార్ధన్ రావు, నాగేశ్వరరావు, కర్ణాటక రాజు, శ్రీధర్, రాజు, బాలస్వామి, కళ్యాణ్ , చంద్రశేఖర్ గౌడ్, రమేష్, రాంబాబు, జీవన్ రెడ్డి, అనిల్, శివ సాగర్, సంతోష్, నర్సింహ, అదవింద్ కుమార్, యండి. మున్నీర్, అనిల్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని మియాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నేతలు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వనిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు ఎండగడుతూ శేర్లింగంపల్లి బిఆర్ఎస్



నాయకులు నిరసన తెలియజేశారు. ఈకార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాసరావు, మల్లేష్ ,నర్సింగ్, హనీఫ్, శ్రీనివాస్, రవి,టీఆర్ఎస్వి బండ్ల రాజు, కలిదిండి కృష్ణంరాజు ముజీఫ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ నిర్మాణాలను కూల్చబోం: హైడ్రా కమిషనర్

* **హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమన్న రంగనాథ్**
* **హైడ్రా ఏర్పడిన తర్వాత కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని వెల్లడి**
* **హైడ్రా పేదల జోలికి వెళ్లదన్న రంగనాథ్**

హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి తాము వెళ్లబోమని, కానీ హైడ్రా ఏర్పడిన తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కూల్చివేస్తామని కమిషనర్ (హైడ్రా) రంగనాథ్ తెలిపారు. అంటే జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు.మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ... గతంలో అనుమతి తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న నిర్మాణాల వైపు తాము వెళ్లబోమన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు మాత్రం తప్పదన్నారు. కొత్తగా అనుమతులు తీసుకుంటే హైడ్రా పరిశీలిస్తుందని తెలిపారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పని చేస్తోందన్నారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని స్పష్టం చేశారు. పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేస్తోందనేది తప్పుడు ప్రచారమని, అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.

## లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసనగా

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్ నేతలు వినతులు








కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : లగచర్ల రైతులపై ప్రభుత్వం నిరంకుశంగా, పాశవికంగా థర్డ్ డిగ్రీని ప్రయోగిస్తూ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుల ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వానికి సబ్బుద్ధిని ప్రసాదించాలని నియోజక వర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో బిఆర్ఎస్ శ్రేణులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో బీడు భూములుగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని కాలేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి కోటిన్నర టన్నుల దిగుబడిని సృష్టించిన మహనీయులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అనుభవ రాహిత్యం, అవగాహన లేమితో పండుగగా ఉన్న వ్యవసాయాన్ని దండగ మార్చిన ఘనత నేటి పాలకుల దన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి సబ్బుద్ధిని ప్రసాదించమని కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయితే తమ.

**గాజులరామారం డివిజన్ లో....**

రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి సబ్బుద్ధిని ప్రసాదించమని కోరుతూ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆదేశాల మేరకు గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో గాజుల రామారం చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, హుస్సేన్, అజయ్, ప్రసాద్ గుప్తా, నవాబ్, ఇబ్రహీం, తారా సింగ్, చందు ముదిరాజ్, దూలప్ప, విజయ్ కుమార్, తిరుపతి యాదవ్, సాయిబాబా, చిన్నా చౌదరి, ఉపేందర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, బద్రి నారాయణ, ప్రసాద్, హమీద్, మల్లేష్, సురేందర్ రెడ్డి, జాఫర్, రవికిరణ్, సుమన్, శివ నాయక్, మహిళా నాయకురాలు ఫర్జానా బేగం, కృషిదా బేగం, మామి, షమీమబేగం, రాజాబాయి తదితరులు పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్ట డివిజన్ లో....**

రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంబిపూర్ రాజు , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ల ఆదేశాల మేరకు జగద్గిరిగుట్ట బస్టాప్ లో కార్పొరేటర్ కొలుకుల జగన్ , బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్ లు బీఆర్ఎస్ నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారయ్య, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, యూత్ నాయకులు జైహింద్ , సీనియర్ నాయకులు పాపుల్ గౌడ్, శశిధర్, సాజిద్, విఠల్, హనుమంతు, అజమ్, ప్రభాకర్, అంజయ్య, సంతోష్, ముంతాజ్ అలి, రవీందర్, గణేష్, పరుష రామ్, పాషా, చంద్రశేఖర్, నాగరాజు, గిరి, రామరాజు, సాయిలు, ఖాయుమ్, తదితరులు పాల్గొన్నారు.

**- రంగారెడ్డి నగర్ డివిజన్ లో....**

రంగారెడ్డి నగర్ డివిజన్ నంద నగర్ లో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్వ శంకరయ్య, కార్తిక్ గౌడ్, లక్ష్మీ నాథ్, బాలునేత,




హరిబాబు, సుమన్ ఆనంద్, సతీశ్ గట్టోజి, దాస్, కొండ శ్రీనివాస్, బాబు రావు, హశం, రమ్మీ గౌడ్, అల్లు, టీంకు గౌడ్, , సాయి, మహిళా నాయకురాళ్లు పద్మ, దుర్గమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

**సూరారం డివిజన్ లో...**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ల ఆదేశాల మేరకు కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ల ఆధ్వర్యంలో సూరారం డివిజన్ అంబేద్కర్ భవన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ మహిళ అధ్యక్షురాలు హేమలత రెడ్డి, సీనియర్ నాయకులు ఖాజా బషీరుద్దీన్, టాక్ లక్షన్, లావణ్య, సుభద్ర, నాగేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

*** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో....**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ల ఆదేశాల మేరకు సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ఆర్.జీ.కె ఆటో స్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా అధ్యక్షురాలు మంగ, రాజీవ్ గృహకల్ప అధ్యక్షులు శివ గౌడ్,తార సింగ్, రాజు గౌడ్, విజయ్, వరలక్ష్మి, సంధ్య, రత్న, సంగీత,కిషన్ చారి, బైరేష్, నరేందర్ రెడ్డి, నారాయణ, కృష్ణ, వెంకట్ రెడ్డి, మైత్రి నగర్, తెలుగు తల్లి నగర్ నాయకులు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో....**

కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణ నగర్ చౌరస్తా లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కెఎం గౌరీష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ చారి , రాములు, జగదీష్ గౌడ్, అరుణ, దుర్గరెడ్డి , నరసింహారెడ్డి, శ్రీనాథ్, రమణ, బాబు, వెంకటేష్, రాజు, ఆంజనేయులు, అజయ్ పాల్గొన్నారు.

*** జీడిమెట్ల డివిజన్ పరిధిలో...**

జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

*** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో....**

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లగచర్ల రైతుల గోసలను వినతిపత్రం రూపంలో సమర్పించి నిరసన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజుల సుజాత, బాలాజీ నాయక్, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా అధ్యక్షులు, యువజన విభాగ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్, ఉద్యమకారులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

*** దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలో...**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి.పోచంపల్లి, మల్లంపేట్, దుందిగల్ గ్రామాలలో వైస్ చైర్మన్ పద్మారావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, కుంటి నాగరాజు, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, నాయకులు కొర్వి రాము, ఈ.శ్రీనివాస్, వేణు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, గణేష్, శ్రీధర్, రాజు, రాజ్ కుమార్, కుంట్ల నందు, కోటేష్, కుమార్, ప్రభాకర్, దార మహేష్, ఆకుల భాస్కర్, బాలయ్య, ప్రణీత్, ప్రశాంత్, నాగరాజు, పింటు, నాయకులు దళిత, గిరిజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పై

# కేసులు నమోదు చేయాలి

- **ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించలేదన్న మహేశ్వర్ రెడ్డి**
- **ప్రజలను మోసం చేస్తున్నారని మండిపాటు**
- **అసెంబ్లీలో తమ గొంతు నొక్కేస్తున్నారని విమర్శ**

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి నేటికి ఏడాది పూర్తయిందని... ఇప్పటికీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు



తగినంత బడ్జెట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వాస్తవాలు తెలిసినా అధికారం కోసం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా ఆరు గ్యారెంటీలను అమలు చేయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలపై తాము తీర్మానం ఇస్తే అసెంబ్లీ స్పీకర్ తిరస్కరించారని వెల్లడించారు. అసెంబ్లీలో మాట్లాడనీయకుండా ప్రభుత్వం తమ గొంతు నొక్కేస్తోందని మండిపడ్డారు.

## మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన తెలంగాణ శాసనసభ

- **బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య బిల్లులకు ఆమోదం**
- **ఎలాంటి చర్చ లేకుండానే బిల్లులను ఆమోదించిన శాసనసభ**
- **లగచర్ల ఘటనపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ పట్టు**

తెలంగాణ శాసనసభ మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండా బిల్లులను ఆమోదించారు.వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. లగచర్ల రైతుకు సంకెళ్లు వేయడంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే శాసనసభ మూడు బిల్లులను ఆమోదించింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఆ తర్వాత సభ రేపటికి వాయిదా పడింది.

## సైబర్ మోసాలకు పాల్పడిన ఆరుగురు భారతీయులను

- **మయన్మార్ నుంచి స్వదేశానికి రప్పించిన విదేశాంగ శాఖ..**



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : ఆగ్నేయాసియాలో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని నమ్మించి సైబర్ మోసాలకు పాల్పడిన ఆరుగురు భారతీయులను మయన్మార్ నుంచి స్వదేశానికి రప్పించారు. తాజా ఆపరేషన్ తో 2024 జూలై నుంచి మయన్మార్ నుంచి రక్షించిన భారతీయుల సంఖ్య 101కి చేరిందని మయన్మార్లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. రాయబార కార్యాలయం తన హెచ్చరిక సలహాను పునరుద్ఘాటించింది: “మిషన్లను సంప్రదించకుండా ఈ ప్రాంతంలో ఉద్యోగ ఆఫర్లకు వ్యతిరేకంగా మా సలహాను మేము పునరుద్ఘాటిస్తున్నాము.” మయన్మార్, కంబోడియా, థాయ్ లాండ్ లలో నకిలీ ఉద్యోగాలకు సంబంధించిన సైబర్ మోసాలు పెరిగాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ), మయన్మార్ లోని భారత రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేశాయి. లాభదాయకమైన ఉపాధి హామీలతో విదేశాల్లోని భారతీయ పౌరులను ప్రలోభాలకు గురిచేయడం, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా బలవంతం చేయడం ఈ మోసాల్లో ప్రధానాంశం. ఇటీవల రక్షించిన ఆరుగురిలో ఉత్తరప్రదేశ్ కు చెందిన అజయ్ కుమార్ కూడా ఉన్నారు.బాధితులను మయన్మార్థాయ్ లాండ్ సరిహద్దులోని మయన్మార్ భద్రతా దళాలకు అందుబాటులో లేని ప్రాంతానికి తరలించడంతో సహాయక చర్యలను మరింత జటిలం చేశారు. ఇన్ని సవాళ్లు ఎదురైనా స్థానిక అధికారుల సాయంతో భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించగలిగారు.ఇప్పటివరకు మొత్తం 1,600 మంది భారతీయులను రక్షించామని, వారిలో 497 మంది మయన్మార్ కు చెందిన వారని ఎంఈఏ ధృవీకరించింది. విదేశాల్లోని భారతీయ పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడానికి తమ నిబద్ధతను మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది.

# ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యం ఇవ్వాలి

- మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి
- యువ వైద్యులుగా అత్యుత్తమ సేవలు అందించాలి
- ఆయుష్మాన్ భారత్ ద్వారా మెరుగైన సేవలు ఇవ్వాలి
- యువ డాక్టర్లకు డిగ్రీ పట్టాలు అందజేసిన రాష్ట్రపతి



**ఏపీ బ్యూరో :** ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలన్నారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు.దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని, పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలన్నారు. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని రాష్ట్రపతి సూచించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ... పానకాల స్వామికి నా ప్రార్ధన. లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు.

**ప్రపంచవ్యాప్తంగా మెడికల్ సేవల్లో భారత్ భేష్**

దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరం. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలి' అని అన్నారు. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తాను. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతీ రోగికీ సేవలందించాలి, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలి' అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఘన స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పూల బొకే ఇచ్చి రాష్ట్రపతిని ఆహ్వానించారు. ఆమె నేరుగా మంగళగిరి ఎయిమ్స్ కు వెళ్లి ఎంబీబీఎస్ డాక్టర్లను ఉద్దేశించి ప్రసంగించారు.

**రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము**





# మరో వినూత్న బ్యాగ్ తో పార్లమెంటుకు ప్రియాంక గాంధీ

- నిన్న పాలస్తీనా బ్యాగ్, ఈ రోజు స్టాండ్ మైనార్టీ బంగ్లాదేశ్ బ్యాగుతో రాక
- మైనార్టీల పక్షాన నిలవాలని నినాదం

**నేషనల్ బ్యూరో :** బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి'అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెం ట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకుసందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి' అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు.



# అవినీతి చేసి నీతి సూత్రాలు చెబుతావా?

- మాజీ మంత్రి పేర్ని నానిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర
- నానిపై చట్టప్రకారం చర్యలు తప్పవు
- పేర్ని నానికి చెందిన గోడౌన్ లో 185 టన్నుల రేషన్ బియ్యం మాయం

**ఏపీ బ్యూరో :** వైసీపీ నేత పేర్ని నాని పేదల బియ్యం బొక్కితిని నీతి కబుర్లు చెబుతున్నాడని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. పేర్ని నానిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. రూ. 90 లక్షల విలువైన 187 టన్నుల బియ్యాన్ని తినేశారని ఆరోపించారు. పేర్ని కుటుంబం అంతా పరారీలోనే ఉందన్న మంత్రి కొల్లు రవీంద్ర.. దొంగ అయిన పేర్నినానికి పరామర్శలు విడ్డూరమని మండిపడ్డారు. వైసీపీ అంతాదొంగల పార్టీ అని ఈ విషయంతో అర్థమవుతుందన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పేర్ని నానికి చెందిన గిడ్డంగిలో రేషన్ బియ్యం మాయంపై అధికారులు చర్యలు చేపట్టారు. గోడౌన్‌లో ఉన్న రేషన్ బియ్యాన్ని మచిలీపట్నంలోని మార్కెట్ యార్డుకు తరలించారు. 8 లారీల ద్వారా లారీకి 500 బస్తాలను లోడ్ చేసి తరలిస్తున్నారు. పొట్లపాలెం గ్రామంలోని పేర్ని నానికి చెందిన గోడౌన్‌లో 185 టన్నుల రేషన్ బియ్యం మాయం కావడంపై గోడౌన్ యజమానిగా ఉన్న పేర్ని నాని సతీమణి జయసుధపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పౌర సరఫరాల అధికారులు సంబంధిత గోడౌన్‌లో ఉన్న రేషన్ బియ్యం నిల్వలన్నింటినీ మచిలీపట్నం మార్కెట్ యార్డుకు తరలిస్తున్నారు. గోడౌన్‌లో స్టాక్ మొత్తాన్ని ఖాళీ చేయించిన తర్వాత ఈ గిడ్డంగిని బ్లాక్ లిస్టులో పెట్టనున్నారు. గోడౌన్ పరిసరాలకు ఎవరూ రాకుండా వైకాపా కార్యకర్తలు కాపలా కాస్తున్నారు.

# హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

- హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం
- చెరువుల పరిరక్షణకు పాటుపడతాం
- అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతాయి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



**తెలంగాణ బ్యూరో :** కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతాయన్న ఆయన అయితే హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని స్పష్టత ఇచ్చారు. మంగళవారం కాముని చెరువు, మైసమ్మ చెరువులను ఆయన పరిశీలించి.. మీడియాతో మాట్లాడారు. హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం. జులై తర్వాత.. అంటే హైడ్రా ఏర్పాటు తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం. గతంలో అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్నవాటి వైపు కూడా వెళ్లం. కానీ, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పదు అని ప్రకటించారాయన. అలాగే..కొత్తగా తీసుకున్న అనుమతులను హైడ్రా తనిఖీలు చేస్తుందని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పనిచేస్తుందని స్పష్టత ఇచ్చారు. హైడ్రా ఎప్పుడూ పేదవాళ్లు, చిన్నవాళ్ల జోలికి పోదు. ఎలాంటి తప్పుడు ప్రచారాలు చేసిన నమ్మొద్దు అని ప్రజలకు రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ జాతీయ అధ్యక్షుడు రేసులో ఎవరెవరంటే?

- ఫిబ్రవరిలో ఎన్నకునే అవకాశం
- ముగియనునున్న నడ్డా పదవీకాలం

**నేషనల్ బ్యూరో:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బీజేపీ లో జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే అవకాశముంది. ప్రస్తుతం దాదాపు 60 శాతం భాజపా రాష్ట్ర అధ్యక్షుల పదవీకాలాలు ముగిశాయి. వీటన్నింటికీ జనవరిలో ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాతి నెలలో జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు పార్టీ ముఖ్య నేతలు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భాజపా పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి. నడ్డా వారసుడిగా ఎవరు ఉండాలన్న దానిపై పలువురి నేతల పేర్లు తెరమీదకు వస్తున్నాయి. తొలుత దేవేంద్ర ఫడణవీస్ పేరు వినిపించింది. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించిన కమలం పార్టీ.. ముఖ్యమంత్రి పదవిని ఫడణవీస్‌కు అప్పగించింది. దీంతో ఆయన జాతీయ అధ్యక్షుడి రేసు నుంచి వైదొలగినట్లయింది.

మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. ఒకవేళ ఆయనకు అధ్యక్ష పదవి ఇస్తే.. మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశముంది. ఎందుకంటే పార్టీ రాజ్యాంగం ప్రకారం ఒకరికి రెండు పదవులు నిషిద్ధం. వీరితోపాటు రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెక్రెటరీ సునీల్ బన్సల్, మహారాష్ట్ర భాజపా అగ్రనేత వినోద్ తావడే పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

# ఎన్ టీఏ ఇక రిక్రూట్ మెంట్ పరీక్షలు నిర్వహించదు

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్
- జిరో ఎర్రర్ టెస్టింగ్ ఉండేలా ప్రక్షాళన చేస్తాం

**నేషనల్ బ్యూరో :** ఉన్నత స్థాయి ప్యానెల్ సిఫార్సు చేసిన సంస్కరణల్లో భాగంగా ఇకపై రిక్రూట్‌మెంట్ పరీక్షలను ఎన్‌టీఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించదని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. ఇది 2025 నుంచి అమలు కానుందని పేర్కొన్నారు. ఎన్‌టీఏను ప్రక్షాళన చేసి వచ్చే ఏడాది దీనిలో మరిన్ని మార్పులు చేస్తామని పేర్కొన్నారు. జీరో ఎర్రర్ టెస్టింగ్ ఉండేలా ఎన్‌టీఏ పనితీరులో మార్పులు ఉంటాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ ఏడాదికి ఒక్కసారి మాత్రమే నిర్వహించనున్నాం. అంతేకాకుండా.. నీట్ యూజీ పరీక్షలు పెన్‌పేపర్ విధానంలో నిర్వహించాలా.. లేదా ఆన్‌లైన్‌లో చేపట్టాలా అనే విషయంపై ఆరోగ్య మంత్రిత్వ శాఖతో చర్చలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో అన్ని ప్రవేశ పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది అని తెలిపారు. నీట్ ప్రవేశపరీక్ష పత్రం లీక్, ఇతర పరీక్ష నిర్వహణల్లో అవకతవకలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం ఆదేశాలతో విద్యాశాఖ ఉన్నతస్థాయి ప్యానెల్ సంస్కరణలకు ఉపక్రమించింది. ప్రవేశ పరీక్ష, రిక్రూట్‌మెంట్ పరీక్ష నిర్వహణల్లో సంస్కరణలు చేసింది. ఈ సిఫార్సుల ప్రకారం.. తాజాగా ఈ మార్పులు చోటుచేసుకున్నాయి



# మూసీ బాధితుల వీడియోలు చూస్తే తెలుస్తుంది

- ప్రభుత్వం చెప్పేదంతా అవాస్తవం అని అర్థమవుతుంది
- శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత
- మూసీ అభివృద్ధికి డీపీఆర్ రూపొందిస్తున్నాం
- మంత్రి శ్రీధర్ బాబు



**తెలంగాణ బ్యూరో :** మూసీ అభివృద్ధికి మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ద్వారా డీపీఆర్ రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు శాసనసభలో పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది గర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్ళంతట వాళ్ళు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవాస్తవమని స్పష్టమవుతోందన్నారు. డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పిందన్నారు. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించిందని మండలిలో ప్రశ్నించారు. మూసి కోసం రూ 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారన్నారు. ఒకవేళ కేంద్రాన్ని సాయం కోరిన, ప్రపంచ బ్యాంకు సహాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పదోవ పట్టిస్తున్నారు ? సభను తప్పదోవ పట్టిస్తే అవసరమైతే... ప్రివిలేజ్ మోషన్ ను ప్రవేశపెడుతామన్నారు.

## ఏపీలో 3 లక్షల పెన్షన్లు తొలగింపు అన్యాయం

**ఏపీ బ్యూరో :** వైఎస్ జగన్ హయాంలో పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా జరిగిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఐదేళ్ల పాటు ఏ సమస్యా లేకుండా వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించారన్నారు. మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో వృద్ధులు, వికలాంగులు, వ్యాధిగ్రస్తులకు వాలంటీర్లు అండగా నిలిచారన్నారు.'చంద్రబాబు వాలంటీర్ల వ్యవస్థను బ్రేక్ చేశారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వాలంటీర్లను పక్కకు తప్పించారు. ఇది పెన్షన్‌దారులకు శరాఘాతంగా మారింది. చంద్రబాబు నిర్వాకంతో 44 మంది వృద్ధులు పెన్షన్ల కోసం వెళ్లి మృతిచెందారు. ఎన్నికలకు ముందు పింఛన్లను వెయ్యి పెంచి ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల తర్వాత కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. ఒక చేత్తో ఇస్తున్నట్టు నటిస్తూ రెండో చేత్తో పెన్షన్లు తొలగిస్తున్నారు.

## ఓటీటీ ప్లాట్ ఫామ్స్ కు కేంద్రం హెచ్చరిక

- డ్రగ్స్ ప్రచారం చేయొద్దని సూచన
- సున్నితమైన కంటెంట్ విషయంలో ఆందోళన

**నేషనల్ బ్యూరో :** ఎలాంటి నియంత్రణ లేదు. ఇటీవల సినిమాలు, వెబ్ సిరీస్‌ను తప్పనిసరిగా సెన్సార్ చేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు హెచ్చరికలు జారీ చేసింది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఓటీటీ ఫారమ్‌లకు అడ్వైజరీని జారీ చేసింది. డ్రగ్స్ వినియోగాన్ని ప్రోత్సహించడం, గ్లామరైజ్ కంటెంట్‌ను చూపిస్తే.. దానిపై దర్యాప్తు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది. సిరీస్‌లు, ఇతర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న సమయంలో డ్రగ్స్‌పై ప్రచారం చేయొద్దని సూచించింది. సినిమాలు, సీరియల్స్‌లో నటులు మాదకద్రవ్యాల వినియోగాన్ని ప్రోత్సహించే సన్నివేశాలను యూజర్ వార్నింగ్ లేకుండా ప్రసారం చేయకూడదని చెప్పింది. డ్రగ్స్ వినియోగాన్ని చూపించడం వల్ల తీవ్ర పరిణామాలు ఉంటాయని చెప్పింది. అలాంటి సున్నితమైన కంటెంట్ ద్వారా యువత ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.



# ప్రతి ఒక్కరు ఇగో పక్కన పెట్టాలి

- లేకపోతే అగాధంలో పడిపోతారు
- దేశ పురోగతి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలి
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**నేషనల్ బ్యూరో:** ప్రతి ఒక్కరు ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాధంలో పడిపోతారని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హితవు పలికారు. శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేస్తారని, అదే ఇతరులకు సహాయపడే ధోరణిని పెంచుతుందని అన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తంచేశారు.'సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరం. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుంది. రామకృష్ణ పరమహంస అభిప్రాయం ప్రకారం.. మనలో రెండు 'నేను'లు ఉంటాయి. ఒకటి ముడిపదార్థం కాగా, మరొకటి పరిపక్వత చెందినది. పరిపక్వతతో కాకుండా ముడిపదార్థంగానే ఉంటామంటే.. అగాధంలో పడిపోతాం' అని అన్నారు. అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుందని తెలిపారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలని సూచించారు.

# ద్వీప దేశం వనౌటులో భారీ భూకంపం

- రిక్టర్ స్కేలుపై 7.3 భూకంప తీవ్రత
- దెబ్బతిన్న పలు బిల్డింగులు
- దెబ్బతిన్న వివిధ దేశాల ఎంబసీల బిల్డింగులు
- కార్యకలాపాలు నిలిపివేసిన ఆయా ఎంబసీలు





**నేషనల్ బ్యూరో:** పసిఫిక్ ద్వీప దేశం వనౌటులో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వనౌటు తీరంలో ఈ విపత్తు చోటుచేసుకుంది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.3 గా నమోదైంది. దేశంలో అతిపెద్ద నగరమైన పోర్ట్ విలాకు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూకంపం తర్వాత పలుమార్లు ఇదే ప్రాంతంలో 5.5 తీవ్రతతో ప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు తీవ్రంగా కంపించడంతో దేశవ్యాప్తంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపం ధాటికి పలుచోట్ల భవనాలు నేలకూలాయి. పోర్ట్ విలాలోని పలు దేశాల దౌత్య కార్యాలయాలు ఉన్న భవనం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ భవనంలోని గ్రౌండ్లోర్లో అమెరికా, ఫ్రాన్స్ సహా పలు దేశాల ఎంబసీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. భూకంపం వల్ల పైఅంతస్తులు కూలిపోవడంతో ఈ ఆఫీసులు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో తమ కార్యకలాపాలను నిలిపివేసినట్లు ఆయా ఎంబసీలు ప్రకటించాయి.


# బంధాలు బలపడాలంటే గిఫ్ట్ లు ఇవ్వడం మేలా?


చాలా మంది స్నేహితులకు గిఫ్ట్ లు ఇవ్వాలంటే ఆలోచిస్తుంటారు. కొంతమంది కేవలం లవర్స్ కు మాత్రమే ఇస్తుంటారు. ఫ్రెండ్ షిప్ డే లాంటి రోజు ఎప్పటికీ గుర్తుండిపోయే బహుమతి ఇవ్వాలని అనుకుంటారు. ఎలాంటి బహుమతి ఇస్తే బాగుంటుందనేది చాలా మందికి తెలియదు. అలాంటి వారు ఇలా ట్రై చేయొచ్చు. ముఖ్యంగా ఫొటో ఫిక్స్ చేసిన ఫొటో ఫ్రేమ్ బహుమతిగా ఇస్తే భలే ఉంటుంది. ఫోటోలు కొన్ని జ్ఞాపకాలను భద్రంగా ఉంచుతాయి. పెర్ఫ్యూమ్ బహుమతిగా ఇచ్చినా బావుంటుంది. సన్ గ్లాసెస్ కూడా బాగుంటాయి. స్నేహితులతో గడిపే సమయం చాలా విలువైనది. సమయానికి గుర్తుగా వారికి స్మార్ట్ వాచ్ బహుమతిగా ఇవ్వండి. మీ ఫ్రెండ్ తో గడిపిన ప్రతి సమయాన్ని మీరు గుర్తు పెట్టుకుంటారని ఆ బహుమతి చూపిస్తుంది. మీ ఫ్రెండ్‌కి పుస్తకాలు చదవడం అంటే ఇష్టమైతే మంచి పుస్తకం కొని బహుమతిగా ఇవ్వండి. మీ ఫ్రెండ్ ఎప్పటి నుంచో చదవాలని అనుకున్న రచయిత పుస్తకం మార్కెట్లో దొరికితే వెంటనే దానికి కొని వారికి బహుమతిగా ఇచ్చి సర ప్రైజ్ చేయండి. ఆడవారైతే స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, బ్యూటీ ప్రొడక్ట్స్ ఇష్టపడుతుంటారు. మంచి సువాసలు వచ్చే క్యాండిల్స్ అలాంటివి కూడా బహుమతులుగా ఇవ్వొచ్చు. కొందరికి చాక్లెట్స్ అంటే ఇష్టపడతారు. కొండరు గాడ్జెట్స్ ఇష్టపడతారు. ఫిటెనెస్ ట్రాకర్లు, పోర్టబుల్ స్పీకర్లు, పవర్ బ్యాంక్‌లు వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కూడా సెలక్ట్ చేసుకోవచ్చు. కొంతమందికి సాఫ్ట్ టాయ్స్ అంటే చాలా ఇష్టపడతారు. అందమైన టెడ్డీ బేర్, మెత్తటి బన్నీ అయినా బహుమతిగా ఇవ్వండి. కొందరికి మొక్కలంటే ప్రాణం. అలాంటి వారికి చక్కని ఇండోర్ ప్లాంట్స్ కొని బహుమతిగా ఇవ్వండి. అవి పెరుగుతూ ఉంటే మీ బంధాన్ని గుర్తు చేస్తూ ఉంటాయి. ఇలా మీ బెస్ట్ ఫ్రెండ్స్ అభిరుచికి తగ్గట్లు మీరు బహుమతులు ప్లాన్ చేసుకోండి. స్నేహితుల దినోత్సవం రోజు వారికి ఇచ్చి మీ సంతోషాన్ని పంచుకోండి. దీంతో బంధాలు నూటికి 90 శాతం బలపడుతాయని చాలా మంది నిపుణులు చెబుతున్నారు.



# నిద్రపోయే ముందు ఫోన్ చూస్తున్నారా.. ఎంత ప్రమాదమో తెలుసా?

నిద్రపోయే ముందు అదే పనిగా ఫోన్ చూస్తున్నారా చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్ర సమయంలో మీరు ఫోన్ స్క్రీన్ నుంచి వెలువడే బ్లూ లైట్ కారణంగా నిద్రలేమికి దారితీస్తుంది. మీ నిద్ర నాణ్యత, మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఆందోళన, అంతరాయం నిద్రకు భంగం కలిగిస్తుంది. కాలక్రమేణా, ఈ అలవాటు అలసట, తగ్గిన ఫోకస్, మూడ్ స్వింగ్‌లతో సహా ప్రభావాలకు కారణమవుతుంది. ఫోన్ స్క్రీన్‌ల నుంచి వెలువడే బ్లూ లైటింగ్ మెలటోనిన్ ఉత్పత్తిని నిలిపివేస్తుంది. ఇది మీ నిద్రమేల్కొనే చక్రాన్ని నియంత్రించే హార్మోన్. తక్కువ మెలటోనిన్ స్థాయిలు నిద్ర పోకుండా అడ్డుకుంటాయి. త్వరగా నిద్రపోవడం కష్టతరం చేస్తుంది. సరైన సమయంలో నిద్ర పట్టదు. ముఖ్యంగా నిద్రవేళకు దగ్గరగా ఫోన్‌లను ఉపయోగించిన సమయంలో ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది. నైట్ ఫోన్ వాడటం వల్ల మెదడును కూడా ప్రభావితం చేస్తుంది. ఈ పెరిగిన మెదడు కార్యకలాపాలతో విశ్రాంతి తీసుకోవడం కష్టతరం అవుతుంది. నిద్రపోవడానికి పట్టే సమయాన్ని పెంచుతుంది. సోషల్ మీడియా లేదా వార్తలు ఒత్తిడితో కూడిన లేదా భావోద్వేగ కంటెంట్ చూడటం వల్ల నిద్రపోయే ముందు ఆందోళన స్థాయిలు పెరుగుతాయి. మసక వెలుతురులో ఎక్కువసేపు స్క్రీన్ చూస్తే.. కంటి ఒత్తిడికి గురై అసౌకర్యం కలుగుతుంది. నిద్రను కష్టతరం చేయడమే కాకుండా కాలక్రమేణా కంటి ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. నిద్రపోయే ముందు ఫోన్ వాడకం ర్యాపిడ్ ఐ మూమెంట్ నిద్రను తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తి, భావోద్వేగ ప్రాసెసింగ్‌కు అవసరమైనది. తక్కువ ఆర్ఈఎమ్ నిద్ర, జ్ఞాపకశక్తి, భావోద్వేగ స్థితిస్థాపకతను బలహీనపరుస్తుంది. మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. మెరుగైన ఆరోగ్యం కోసం రాత్రి పూట పడుకునే సమయంలో ఫోన్ వాడకపోవడం చాలా మంచిదని చెబుతున్నారు.





# చలికాలంలో ఇలా చర్మం కాపాడుకోండి

చలికాలం సీజన్ ప్రారంభం కాగానే చాలా మంది భయపడుతుంటారు. చాలా మంది చర్మ సంబంధిత సమస్యలతో బాధపడతారు. ఈ సీజన్‌లో వీచే చలి, పొడి గాలుల వల్ల చర్మం పొడిబారడం, నిర్జీవంగా కనిపిస్తుంది. అంతేకాకుండా చర్మం, పెదవులు పగిలిపోతుంటాయి. అందుకే చలికాలంలో చర్మ సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే.. చర్మం పగిలిపోతుంది. స్కిన్ కేర్ కోసం మార్కెట్‌లో అనేక రకాల చర్మ సంరక్షణ ప్రొడక్ట్ అందుబాటులో ఉన్నాయి.

శీతాకాలంలో పొడి వాతావరణం కారణంగా దాహం వేయదు. దీంతో.. చాలా తక్కువ మొత్తంలో నీళ్లు తాగుతారు. దీంతో.. డీహైడ్రేషన్ బారిన పడే ప్రమాదముంది. ఈ ఎఫెక్ట్ చర్మంపై కూడా కనిపిస్తుంది. చర్మం పొడి బారడం, నిర్జీవంగా మారడం లాంటి లక్షణాలు గమనించవచ్చు. అందుకే శీతాకాలంలో చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి తగినంత వాటర్ తాగాలి. ఒకేసారి ఎక్కువగా తాగకపోయినా.. విరామాలు ఇస్తూ అయినా సరే నీరు తాగడం అలవాటు చేసుకోండి. దీంతో.. చర్మం పొడిబారదు. శీతాకాలంలో కూడా చర్మం నిగనిగలాడుతుంది. చలికాలంలో చర్మం పొడిబారకుండా ఉండాలంటే.. మాయిశ్చరైజర్ వాడుతూ ఉండండి. మీ చర్మ రకాన్ని బట్టి.. మంచి మాయిశ్చరైజర్‌ని ఎంచుకోండి. ఇది మీ చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంతో పాటు గ్లో ఫేడ్ అవ్వకుండా చూస్తుంది. చలికాలంలో చర్మం మృదువుగా, ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండాలంటే తేనెను వాడుకోవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేని చాలా ఎఫెక్టివ్ హోం రెమెడీ ఇది. ఇందుకోసం మీ ముఖాన్ని బాగా కడిగిన తర్వాత తేనె యొక్క పలుచని పొరని అప్లై చేయండి. ఆ తర్వాత పదిహేను నుంచి ఇరవై నిమిషాల పాటు అలాగే ఉంచి గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా వారానికి రెండు లేదా మూడు రోజులు చేస్తే మీ చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మీ చర్మం గతంలో కంటే మృదువుగా, క్లియర్‌గా మెరుస్తూ ఉంటుంది.చలికాలంలో నూనె రాసుకోవడం వల్ల చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో చర్మాన్ని ఎక్కువగా పొడిబారకుండా ఉండాలంటే నూనె బెస్ట్ ఆప్షన్. ముఖానికి ఆలివ్ నూనె, కొబ్బరి నూనె ,బాదం నూనెను ఉపయోగించవచ్చు. ముఖం ఎక్కువగా పొడిబారకుండా ఉండాలంటే సాఫ్ట్ ఫేస్ వాష్ ఉపయోగించండి. మీగడ, పెరుగు వంటి వాటిని వాడుకోవచ్చు. ఇవి మీ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి.ఒక సీసాలో రోజ్ వాటర్, గ్లిజరిన్ సమాన పరిణామంలో కలపండి. ఈ మిశ్రమానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. మీ అందాన్ని రెట్టింపు చేసే సీరం రెడీ. రాత్రి పడుకునే ముందు శుభ్రమైన ముఖంపై ఈ కాంబినేషన్ ద్రావణాన్ని అప్లై చేయండి. ఉదయాన్నే ముఖం కడుక్కున్న తర్వాత మీ చర్మంలో గ్లో కనిపిస్తుంది.



# స్టాక్ మార్కెట్లు క్రాష్..

## వెయ్యి పాయింట్లకుపైగా పతనమైన సెన్సెక్స్..!



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకుపైగా పతనం కాగా.. నిఫ్టీ 330 పాయింట్లకుపైగా దిగజారింది. రూపాయి పతనం, అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ క్రమంలో స్టాక్ అమ్మకాల నేపథ్యంలో ఒక్కసారిగా కుదేలయ్యాయి. మంగళవారం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 81,511.81 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇక మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 81,613.64 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,612.20 పడిపోయింది.

చివరకు 1,064.12 పాయింట్లు పతనమై.. 80,684.45 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 332.25 పాయింట్ల నష్టపోయి.. 24,336.00 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో దాదాపు 1,497 షేర్లు పురోగమించగా.. 2,360 షేర్లు పతనమయ్యాయి. మరో 85 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హీరో మోటోకార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ టాప్ లూజర్‌గా నిలిచాయి. కేవలం సిప్లా మాత్రమే లాభపడింది. ఆటో, బ్యాంక్, ఎనర్జీ, మెటల్, ఆయిల్, గ్యాస్ షేర్లు శాతం చొప్పున పతనం కాగా.. అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం పడిపోయాయి.

# రైలు ప్రయాణానికి 5 నిమిషాల ముందు టికెట్ బుకింగ్..!



**న్యూఢిల్లీ:** భారతీయల రైల్వేలు ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా వేలాది సంఖ్యలో రైళ్లను నడుపుతున్నది. ఈ క్రమంలోనే దేశంలోని అతిపెద్ద రవాణా వ్యవస్థగా నిలిచింది. టికెట్ల ధర తక్కువ ఉండడంతో పాటు మెరుగైన భద్రతను దృష్టిలో పెట్టుకొని రైళ్లలోనే ప్రయాణం చేసేందుకు మక్కువ చూపుతారు. ముఖ్యంగా ఎక్కువ దూరం ప్రయాణించే వారంతా సుఖవంతంగా ప్రయాణం చేసేందుకు వీలుంటుంది. ఇక రైలులో ప్రయాణించడానికి టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సిందే.

దాదాపు ప్రయాణానికి 60 రోజుల ముందే టికెట్ల బుక్ చేసుకునేందుకు రైల్వేశాఖ అవకాశం కల్పిస్తుంది. అలాగే, అత్యవసర సమయాల్లో ప్రయాణించాలనుకునే కోసం సైతం తాత్కాల్ టికెట్లను అందుబాటులో ఉంచుతుంది. అయితే, ఈ టికెట్లకు ఫుల్ డిమాండ్ ఉంటున్నది. చాలామంది ప్రయాణికులకు బెర్తులు కన్ఫర్మ్ కావడంలో లేదు. దాంతో చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే, రైలు ప్రయాణానికి ముందు చార్ట్ సిద్ధమయ్యే విషయం అందరికీ తెలిసిందే. చార్ట్ ప్రిపేర్ అయ్యాక కూడా రైలులో కన్ఫర్మ్ టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఈ కానీ, ఈ విషయం చాలామందికి తెలియదు. భారతీయ రైల్వే దేశంలోని అనేక స్టేషన్లలో కరెంట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసింది. ఆయా కౌంటర్లలో ప్రయాణికులు రైలు బయలుదేరే కొద్దిసేపటి ముందు రైలులో మిగిలిపోయిన బెర్తులను బుక్ చేసుకోవచ్చు.

చాలాసార్లు రైలులో చార్ట్ సిద్ధమయ్యాక సీట్లు ఖాళీగా మిగిలిపోతుంటాయి. ఈ క్రమలో ఖాళీ సీట్లను దృష్టిలో పెట్టుకొని రైల్వేశాఖ కరెంట్ టికెట్ బుకింగ్ సదుపాయాన్ని ప్రారంభించింది. రైలు బయలుదేరే నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుంది. చార్ట్ రెడీ అయ్యాక రైలు బయలుదేరే ఐదు, పదినిమిషాల ముందు సైతం కరెంట్ టికెట్ బుకింగ్ ద్వారా టికెట్లు తీసుకోవచ్చు. చార్ట్ తయారు చేసిన తర్వాత, రైలులో సీట్లు ఖాళీగా ఉంటే.. ప్రయాణికులకు కరెంటు బుకింగ్ విధానంలో టికెట్ జారీ చేస్తారు. అయితే, రైలులో బెర్తులు ఖాళీగా ఉంటే మాత్రమే బెర్తులు కన్ఫర్మ్ అవుతాయి.
లేకపోతే బెర్త్ దొరికే అవకాశం ఉండదు.

# కిర్రాక్ ఫీచర్లతో వివో ఫోన్ల సూపర్ ఎంట్రీ..



**న్యూఢిల్లీ:** వివో ఎక్స్ 200 సిరీస్ ఫోన్లు క్వాడ్ కర్వ్ అమోలెడ్ డిస్ ప్లేలతో అందుబాటులోకి వచ్చాయి. సొగసైన డిజైన్ తో, స్లిమ్ లుక్కింగ్ తో ఆకట్టుకుంటున్నాయి. వివో ఎక్స్ 200లో 6.67, వివో ఎక్ 200 ప్రోలో 6.78 అంగుళాల డిస్ ప్లే ఏర్పాటు చేశారు. ఈ రెండు 1.5కె రిజల్యూషన్, 120 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేటుతో 4500 నిట్ వరకూ గరిష్ఠ ప్రకాశాన్ని అందిస్తాయి. విజువల్ చ్ఛాలా స్పష్టంగా కనిపిస్తుంది. నీరు, దుమ్ము నుంచి రక్షణకు ఈ రెండింటిలో పటిష్ట రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఐపీ 68, ఐపీ 69 రేటింగ్ తో దుమ్ము, నీటి నిరోధకతను కలిగి ఉన్నాయి. అలాగే గేమింగ్ తో పాటు రోజు వారీ వినియోగానికి చాలా వీలుగా ఉంటాయి. ఈ రెండు ఫోన్లలో స్వల్ప తేడాలు మినహా కెమెరా వ్యవస్థ చాలా అద్భుతంగా ఉంది. ఫొటోలతో పాటు వీడియోలను చాలా స్పష్టంగా తీసుకోవచ్చు. ఇవి రెండూ 100 ఎక్స్ డిజిటల్ జూమ్ కు మద్దతు ఇస్తాయి. ఎక్స్ 200 ఫోన్ 3 ఎక్స్ ఆప్టికల్ జూమ్, ఎక్స్ 200 ప్రో ఫోన్ 3.7 ఎక్స్ ఆప్టికల్ జూమ్ అందిస్తాయి.

వివో ఎక్స్ 200 ఫోన్ లో 5800 ఎంఏహెచ్, వివో ఎక్స్ 200 ప్రోలో 6000 ఎంఏహెచ్ బ్యాటరీలు ఏర్పాటు చేశారు. వీటిని 90 డబ్ల్యూ ఫాస్ట్ చార్జర్ తో చాలా వేగంగా చార్జింగ్ అవుతాయి. మెరుగైన బ్యాటరీ సామర్థ్యం కారణంగా రోజంతా ఫోన్ ను చక్కగా వినియోగించుకోవచ్చు. సాధారణంగా ఫోన్లలో లిథియం-అయాన్ బ్యాటరీలను ఏర్పాటు చేస్తారు. ఇప్పుడు సిలికాన్-కార్బన్ బ్యాటరీలు అందుబాటులోకి వచ్చాయి. అయాన్ బ్యాటరీలతో పోల్చితే ఇవి ఎక్కువ శక్తిని నిల్వ చేస్తాయి. అలాగే ఎక్కువ కాలం పనిచేస్తాయి.

వివో ఎక్స్ 200 ఫోన్ రూ.65,999, అలాగే వివో ఎక్స్ ప్రో రూ.94,999 ధరలలో అందుబాటులో ఉన్నాయి. బ్యాంకు ఆఫర్లు, ఇతర డిస్కౌంట్లతో కలిపి రూ.60 వేలు, రూ.85.500కు కొనుగోలు చేయవచ్చు. మెరుగైన కెమెరా, బ్యాటరీ, డిజైన్ కోరుకునేవారికి ఎక్స్ 200 చాలా బాగుంటుంది. మరింత మెరుగైన హార్డ్ వేర్, బ్యాటరీ, సొగసైన డిజైన్ కావాలంటే ఎక్స్ 200 ప్రోకు వెళ్లాల్సిందే.





# డ్రా దిశగా గబ్బా టెస్టు..!

**ఫాలో ఆన్ గండం తప్పించిన ఆకాశ్ దీప్, బుమ్రా..**

**నాలుగవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ 252/9**

**ఇంకో 193 పరుగులు వెనుకబడిన టీమిండియా**

**మరోసారి దారుణంగా విఫలమైన కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీ**





బ్రిస్బేన్: హమ్మయ్య గబ్బా టెస్టులో భారత్ ఫాలో ఆన్ గండం నుంచి తప్పించుకుంది. ప్రధాన బ్యాటర్లలో చాలా మంది ఇబ్బంది పడ్డా.. టెయిలెండర్లు ఆకాశ్ దీప్ (27), జస్‌ప్రీత్ బుమ్రా (10) భారత్‌ను ఆదుకున్నారు. అబేధ్యమైన పదో వికెట్‌కు ఈ జోడీ 39 పరుగులు జోడించింది. దీంతో భారత్ ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కింది. నాలుగో రోజు ఆటకు కూడా వర్షం పదేపదే అంతరాయం కలిగించింది. ఇక చివరకు వెలుతురు లేమి కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను త్వరగానే ముగించారు. దీంతో నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 9 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది.

ఓవర్ నైట్ స్కోరు 51/4తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన భారత్.. కాసేపటికే రోహిత్ శర్మ వికెట్ కోల్పోయింది. 74 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. దీంతో భారత్‌కు ఫాలో ఆన్ గండం తప్పదా అనిపించింది. కానీ కేఎల్ రాహుల్ (84), రవీంద్ర జడేజా (77) పోరాడటంతో భారత శిబిరంలో ఆశలు చిగురించాయి. కానీ 141 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ ఔట్ అయ్యాడు. నితీశ్ కుమార్ రెడ్డి (16) కూడా త్వరగానే ఔట్ కావడంతో 194 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. ఫాలో ఆన్ గండం దాటాలంటే ఇంకా 52 పరుగులు అవసరం.

ప్రధాన బ్యాటర్లంతా ఔట్ కావడంతో ఇక ఫాలో ఆన్ తప్పదని అంతా భావించారు. కానీ ఆకాశ్ దీప్, బుమ్రా అద్భుతం చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టారు. అబేధ్యమైన పదో వికెట్‌కు 33 పరుగులు జోడించారు. దీంతో ఫాలో ఆన్ గండం దాటాలంటే అవసరమైన 246 పరుగుల మార్కును భారత్ దాటింది. దీంతో భారత శిబిరంలో నవ్వులు పూశాయి. డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గంభీర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు గండం గట్టెక్కింది అన్నట్లుగా లుక్ ఇచ్చారు.

ప్రస్తుతం భారత్ స్కోరు.. 252/9గా ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 445 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా ఇంకా 193 పరుగులు వెనకబడి ఉంది. ఇప్పటికే నాలుగు రోజుల ఆట పూర్తికాగా.. చివరి రోజు తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను ఆలౌట్ చేసి.. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌కు దిగాల్సి ఉంది. అప్పుడు భారత్‌కు లక్ష్యాన్ని నిర్దేసిస్తుంది. కానీ సుమారు 95 ఓవర్ల ఆటలో ఇవన్నీ సాధ్యమవుతాయా అనేది అనుమానమే. దీంతో ఈ టెస్టు డ్రా అవుతుందని అంచనాలు ఉన్నాయి.

# ఆస్ట్రేలియాకు బిగ్ షాక్..

**గాయం కారణంగా బీజీటీ సిరీస్‌కు స్టార్ పేసర్ దూరమయ్యే అవకాశం!**

**గబ్బా టెస్టులో గాయపడ్డ స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్**

**కుడి కాలు పిక్కలు పట్టేయడంతో మ్యాచ్ మధ్యలోనే మైదానం వీడిన బౌలర్**

**బీజీటీ సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌లకు అతడు దూరమయ్యే అవకాశం ఉందన్న సీఏ**



బ్రిస్బేన్: ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో గాయపడ్డారు. కుడి కాలు పిక్కలు పట్టేయడంతో అతడు మ్యాచ్ మధ్యలోనే మైదానం వీడారు. ఈ గాయం కారణంగా భారత్‌తో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో మిగిలిన రెండు మ్యాచ్‌లకు అతను దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఒకవేళ హేజిల్‌వుడ్ దూరమైతే ఆసీస్ బౌలింగ్ ఎటాక్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. బ్రిస్బేన్ టెస్టు మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ కుడి కాలు పిక్కలు పట్టేయడంతో తీవ్ర ఒత్తిడికి గురయ్యాడని క్రికెట్ ఆస్ట్రేలియా తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. "అతను మిగిలిన టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యే అవకాశం ఉంది" అని తెలిపింది. మంగళవారం కెప్టెన్ పాట్ కమ్మిన్స్, స్టీవ్ స్మిత్, టీమ్ ఫిజియో నిక్ జోన్స్‌తో చర్చించిన తర్వాత హేజిల్‌వుడ్ మైదానం నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఈరోజు కేవలం ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. హేజిల్‌వుడ్ గాయం తీవ్రతను తెలుసుకోవడానికి స్కానింగ్ కోసం తీసుకెళ్లినట్లు సీఏ తెలిపింది.

కాగా, సోమవారం నాడు ఓ అద్భుతమైన బంతితో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని హేజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపిన విషయం తెలిసిందే. ఇక అడిలైడ్‌లో జరిగిన పింక్ బాల్ టెస్ట్‌కు కూడా గాయం కారణంగానే ఈ స్టార్ పేసర్ దూరమయ్యాడు. ఇప్పుడు మూడో టెస్టుకు పేసర్ స్కాట్ బోలాండ్ స్థానంలో తిరిగి జట్టులోకి వచ్చాడు.

# రోహిత్ శర్మ రిటైర్‌మెంట్?

**కెప్టెన్ ఎందుకిలా చేశాడు, దీని సంకేతం ఏమిటి?**

**గబ్బా టెస్టులోనూ విఫలమైన కెప్టెన్**

**గ్లౌవ్స్‌ను డగౌట్ ముందే వదిలి వెళ్లిన హిట్‌మ్యాన్**

**ఒక్కసారిగా మొదలైన రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ ఊహాగానాలు**

**గ్లౌవ్స్ వదిలి వెళ్లడమే సంకేతమంటూ విశ్లేషణలు**



బ్రిస్బేన్: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కొంతకాలంగా దారుణంగా విఫలమవుతున్న విషయం తెలిసిందే. టెస్ట్ ఫార్మాట్ క్రికెట్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న మూడవ టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ ఇదే పునరావృతమైంది. రెండు బౌండరీలు కొట్టి టచ్‌లోకి వచ్చినట్టు కనిపించినప్పటికీ... హిట్‌మ్యాన్ కేవలం 10 పరుగులకే వెనుదిరిగాడు. ఆసీస్ బౌలర్లను ఎదుర్కొనేందుకు ఆపసోపాలు పడ్డాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ బౌలింగ్‌లో అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు.

అయితే, ఔటైన తర్వాత రోహిత్ శర్మ చర్య ఒకటి అతడి రిటైర్‌మెంట్‌పై ఊహాగానాలకు తావిచ్చింది. కెప్టెన్ తన గ్లౌవ్స్‌ను డగౌట్‌లోకి తీసుకెళ్లలేదు. డగౌట్ ముందే వాటిని వదిలి వెళ్లాడు. దీంతో ఇది రిటైర్‌మెంట్ సంకేతమా? అంటూ అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. గ్లౌవ్స్‌ను డగౌట్ ముందు వదిలి వెళ్లిన ఫొటోలను షేర్ చేస్తున్నారు.

మరోవైపు, దారుణంగా విఫలమవుతున్న రోహిత్ శర్మను ఇంకా తుది జట్టులోకి తీసుకోవడాన్ని క్రికెట్ అభిమానులు తప్పుబడుతున్నారు. భారత జట్టులో అతడి స్థానాన్ని ప్రశ్నిస్తున్నారు. కెప్టెన్ వరుస వైఫల్యాలే ఇందుకు కారణంగా ఉంది. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు మూడు ఇన్నింగ్స్ ఆడిన రోహిత్ శర్మ 6.33 సగటుతో కేవలం 19 పరుగులు మాత్రమే చేశాడు.

ఇక స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కూడా దారుణంగా విఫలమయ్యాడు. 6 ఇన్నింగ్స్‌లలో 15.17 సగటుతో 91 పరుగులు మాత్రమే చేశాడు. కాగా, టీ20 ప్రపంచ కప్-2024 టైటిల్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# నెలకు రూ. లక్ష వేతనంతో వినోద్ కాంబ్లీకి జాబ్ ఆఫర్.. అయినా తిరస్కరణ..

**భారత క్రికెట్లో కాంబ్లీది ప్రత్యేక అధ్యాయం**

**ప్రస్తుతం ఆర్థిక, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కాంబ్లీ**

**2022లో కాంబ్లీ ఇచ్చిన ఇంటర్వ్యూ వైరల్**

**నెలకు రూ. లక్ష వేతనంతో జాబ్ ఆఫర్ చేసిన వ్యాపారవేత్త**

**ఆ జాబ్‌కు క్రికెట్‌తో సంబంధం లేకపోవడంతో తిరస్కరించిన కాంబ్లీ**




**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌లో వినోద్ కాంబ్లీది ఒక ప్రత్యేకమైన అధ్యాయం. మైదానంతోపాటు వెలుపల కూడా కాంబ్లీ ఆడంబరంగా కనిపించేవాడు. 1990లలో గోల్డ్ నెక్లెస్, బ్రాస్‌లెట్‌తో మైదానంలో కనిపించే కాంబ్లీ కెరియర్ ఆ తర్వాత అర్ధాంతరంగా ముగిసిపోయింది. కాంబ్లీ జీవితం దుర్భరంగా సాగుతున్న విషయం ఇటీవల వెలుగులోకి వచ్చి సంచలనమైంది. అనారోగ్య కారణాలతోపాటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కాంబ్లీని ఆదుకునేందుకు 1983 నాటి భారత జట్టు ముందుకొచ్చింది.

కాంబ్లీకి సంబంధించి తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం బీసీసీఐ నెలకు ఇచ్చే రూ. 30 వేల పెన్షన్‌తో జీవితాన్ని నెట్టుకొస్తున్న ఈ మాజీ ఆటగాడి నికర ఆస్తి ఒకప్పుడు దాదాపు రూ. 13 కోట్ల వరకు ఉండేది. రెండేళ్ల క్రితం ఓ ఇంటర్వ్యూలో కాంబ్లీ మాట్లాడుతూ తాను బతికేందుకు అసైన్‌మెంట్స్ కావాలని చెప్పుకొచ్చాడు. యువ ఆటగాళ్లతో కలిసి పనిచేసే సత్తా తనకు ఉందన్నాడు. ముంబై జట్టుకు ప్రస్తుతం అమోల్ (ముజుందార్) హెడ్ కోచ్‌గా ఉన్నాడని, తనకు కూడా అతడితో కలిసి పనిచేసే అవకాశం ఇస్తే బాగుంటుందని, ఎక్కడైనా సరే పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. 2022లో ఈ ఇంటర్వ్యూ వైరల్ అయిన తర్వాత మహారాష్ట్రకు చెందిన వ్యాపారవేత్త సందీప్ తోరట్, కాంబ్లీకి నెలకు రూ. లక్ష వేతనంతో ఉద్యోగం ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ముంబైలోని తన సహ్యాద్రి ఇండస్ట్రీ గ్రూప్‌లో ఫైనాన్స్ డివిజన్‌లో జాబ్ ఇచ్చేందుకు తోరట్ ముందుకొచ్చారు. అయితే, ఆ ఉద్యోగంతో క్రికెట్‌కు ఎలాంటి సంబంధమూ లేకపోవడంతో ఆ ఆఫర్‌ను కాంబ్లీ తిరస్కరించాడు.

# ఒకే సినిమా ఒక్కో థియేటర్ లో రెండు వెర్షన్లుగా




**– సెన్సేషనల్ డిసిషన్ తీసుకున్న హీరో, డైరెక్టర్ ఉపేంద్ర**
**– సినిమా చరిత్రలోనే ఫస్ట్ టైం ఇలాంటి నిర్ణయం**

ఉపేంద్ర హీరోగా తెరకెక్కిన 'యు ఐ' చిత్రం డిసెంబర్ 20న విడుదల కాబోతుంది. ఈ సినిమాకు దర్శకుడు ఉపేంద్రనే కావడం విశేషం. ఇది దర్శకుడిగా అతనికి 10వ సినిమా. అతను హీరోగా నటించే సినిమాలే కాదు, డైరెక్ట్ చేసే సినిమాలు కూడా చాలా డిఫరెంట్ గా ఉంటాయి. 'ష్' అనే టైటిల్ పెట్టడం, అసలు టైటిలే పెట్టకుండా 'మీరే పెట్టండి' అంటూ ప్రమోషన్ చేయడం, డైలాగులు లేకుండా సినిమాను విడుదల చేయడం. వింత వింతగా చేసి పబ్లిసిటీ తెచ్చుకుంటాడు ఉపేంద్ర. తాజాగా వస్తున్న 'యు ఐ' విషయంలో కూడా అలాంటి పద్ధతినే ఫాలో అవుతున్నాడు. ఈ సినిమా రెండు రకాల వెర్షన్లతో రిలీజ్ అవుతుందట. ఒక థియేటర్లో ప్రదర్శించబడే వెర్షన్ ఇంకో థియేటర్లో ప్రదర్శించబడదట. టీజర్ కూడా రకరకాలుగా ఉంది. ఏదేమైనా ఇలాంటి ఐడియాలో 'ఉపేంద్ర' స్పెషల్ గా నిలబెట్టాయి. స్టార్ ని చేశాయి. డిఫరెంట్ గా ఆలోచించడం మీకు మాత్రమే సాధ్యం అని ఉపేంద్రకి చెబితే.. నేను మాత్రమే రెగ్యులర్ గా ఆలోచిస్తానేమో అని నాకు అనిపిస్తుంది అంటూ సమాధానం చెబుతారు ఉపేంద్ర. ఇక అతను హీరోగా, డైరెక్టర్ గా చేసిన 'A' సినిమా గురించి కూడా కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పుకొచ్చారు 'ఉపేంద్ర'. సినిమాని రూ.70 లక్షల బడ్జెట్లో తీశాడట. అంత బడ్జెట్లో సినిమా తీయడమే ఒక ఎచీవ్మెంట్ గా ఫీలయ్యాడట 'ఉపేంద్ర'. అయితే ఆ సినిమాని డిస్ట్రిబ్యూటర్స్ తీసుకోము అని చెప్పారట. 'ఇదేం సినిమా. ఇది రిలీజ్ అయినా... ఒక్క రోజు కూడా ఆడదు' అంటూ విమర్శించారట. కానీ అతని నమ్మకమే నిజమైంది. సినిమా మంచి సక్సెస్ అందుకుంది.

# దారి తప్పుతున్న.. విలక్షణ నటుడు

**– బోల్డ్ కంటెంట్ తో రెచ్చిపోయిన యాక్టర్**
**– సోషల్ మీడియాలో దారుణమైన కామెంట్స్**



బిగ్ స్క్రీన్స్ పై అంతగా గుర్తింపు తెచ్చుకోని నటులు కూడా ఓటీటీలో మెరుస్తున్నారు. కరోనాలో ఎంతో మంది ఓటీటీ రంగం వైపు మళ్లారు. అలా బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుల్లో ప్రముఖ హిందీ నటుడు మనోజ్ బాజ్‌పాయ్ ఒకరు.

ఈయన తెలుగులో ఎన్నో సినిమాలు చేశారు. పవన్ కళ్యాణ్ కొమరం పులి సినిమాలో విలన్ గా అద్భుతంగా నటించాడు. అల్లు అర్జున్ తో హ్యాపీ, వేదం సినిమాల్లో కీలక రోల్స్ లో నటించాడు. రామ్ గోపాల్ వర్మ తీసిన సత్య సినిమాలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తన పెర్ఫామెన్స్ కి తగ్గ ఐకానిక్ రోల్స్ మాత్రం అంతగా బిగ్ స్క్రీన్స్ పై పడలేదు.


ఈ నటుడు ఎప్పుడైతే ఓటీటీలో ఎంట్రీ ఇచ్చారో అక్కడ నుంచి తన దశ మారిందని చెప్పాలి. ఇండియన్ సెన్సేషనల్ హిట్ సిరీస్ 'ది ఫ్యామిలీ మ్యాన్'లో మెయిన్ లీడ్ గా నటించిన తాను అక్కడ నుంచి ఓటీటీలో స్టార్ అయ్యారు. ఇక అక్కడి నుంచి మరింత ఫేమ్ ని తెచ్చుకుంటే ఓటీటీలో మరిన్ని సిరీస్ లు చేశారు.

ఇన్ని సిరీస్ లు సినిమాలు చేసినప్పటికీ తాను ఎప్పుడు ఓ బోల్డ్ సీన్స్ లో కానీ అడల్ట్ కంటెంట్ సీన్స్ లో కానీ చేసింది దాదాపు లేదనే చెప్పాలి. ఇలాంటి నటుడి నుంచి ఒక్కసారిగా ఊహించని షాక్ వచ్చింది. ఆయన రీసెంట్‌గా నటించిన రీసెంట్ చిత్రం డిస్పాచ్ మూవీని ఓటీటీలో చూసిన వారంతా సోషల్ మీడియాలో మనోజ్ గురించి హాట్ టాపిక్ గా మాట్లాడుకుంటున్నారు. అసలు ఇన్ని బూతు సీన్స్ లో మనోజ్ నిజంగానే నటించాడా? అసలు తన నుంచి ఈ రేంజ్ యాంగిల్ ని ఊహించలేదు అంటూ షాకవుతున్నారు. ఇంకొందరైతే బాలీవుడ్ ఫేమస్ రొమాంటిక్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీని సైతం మనోజ్ ఇపుడు మించిపోయాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీనితో సోషల్ మీడియా సహా ఓటీటీని ఇప్పుడు ఇపుడు ఈ సినిమా షేక్ చేస్తుంది.

అన్నట్టు ఈ సినిమా ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ జీ 5 వారు రీసెంట్ గానే తీసుకురాగా హిందీ భాషలో ప్రస్తుతం స్ట్రీమ్ అవుతుంది. ఐతే ఈ సినిమా కంటెంట్ అంత పేలకపోయినప్పటికీ ఈ ఇందులోని బోల్డ్, బూతు సన్నివేశాల దెబ్బకి మరీ ముఖ్యంగా మనోజ్ లాంటి నటుడు ఇన్వాల్వ్ అవ్వడంతో సంచలనమై కూర్చుంది. ఇక ఈ సినిమా పక్కన పెడితే మనోజ్ బాజ్‌పాయ్ హిందీలోనే మరిన్ని సినిమాలు సిరీస్ లు చేస్తుండగా "ది ఫ్యామిలీ మ్యాన్" కి మూడో సీజన్లో కూడా తాను కొనసాగనున్నారు.

# రీరిలీజ్ లో రికార్డులు బద్ధలు కొడుతున్న హాలీవుడ్ మూవీ

ప్రముఖ హాలీవుడ్ ఫిల్మ్ మేకర్ క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వంలో రూపొంది 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఇంటర్ స్టెల్లర్' మూవీ అప్పట్లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఉన్న స్థాయిలో మల్టీ ప్లెక్స్‌లు, బిగ్ స్క్రీన్‌లు, ఐమాక్స్ స్క్రీన్‌లు లేకున్నా వసూళ్లు భారీగా నమోదు అయ్యాయి. ఆ సినిమా ఎన్నో సార్లు టీవీల్లో చూడడంతో పాటు, ఓటీటీలోనూ ప్రేక్షకులు చూస్తూనే ఉన్నారు. ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో అత్యధికంగా చూడబడ్డ సినిమాల జాబితాలో ఇంటర్‌స్టెల్లర్ సినిమా కూడా ఒకటి ఉంటుంది అనే విషయంలో అనుమానం లేదు.ఇంటర్ స్టెల్లర్ సినిమా రీ రిలీజ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రిస్టోఫర్ నోలన్ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు సినిమా ప్రపంచ వ్యాప్తంగా రీ రిలీజ్ అయ్యింది. విడుదల అయిన పది సంవత్సరాల తర్వాత కూడా అదే స్థాయి క్రేజ్, అదే స్థాయి అభిమానంను ప్రేక్షకులు ప్రదర్శిస్తూ వస్తున్నారు. హాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం సినిమా రీ రిలీజ్‌లోనూ సంచలన వసూళ్లు నమోదు చేస్తుంది. డైరెక్ట్ సినిమాలు ఎలా అయితే విడుదల సమయంలో భారీ ఓపెనింగ్స్‌ను రాబడుతాయో అదే విధంగా ఈ సినిమా పదేళ్ల తర్వాత రీ రిలీజ్ అయినా అంతే స్థాయిలో వసూళ్లు రాబడుతూ ఉంది.ఇంటర్ స్టెల్లర్ సినిమా ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 6న రీ రిలీజ్ అయ్యింది. విడుదలైన ప్రతి చోట డాలర్ల వర్షం కురిపిస్తోంది. ఇండియాలోనూ ఈ సినిమాకు పెద్ద ఎత్తున అభిమానులు ఉంటారు. ముఖ్యంగా దర్శకుడు క్రిస్టొఫర్ నోలన్ ఏ సినిమా చేసినా థియేటర్ల ముందు క్యూ కట్టే ఇండియన్ ప్రేక్షకులు చాలా మంది ఉంటారు. అలాంటిది ఇప్పటి వరకు ఇంటర్ స్టెల్లర్‌ను ఇండియాలో రీ రిలీజ్ చేయలేదు. అందుకు పలు కారణాలు ఉన్నాయి. స్థానిక భాషల్లో ఈసారి విడుదల చేయడంతో పాటు టెక్నికల్‌కి సంబంధించిన విషయాల్లో కాస్త జాప్యం జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇండియాలో రిలీజ్ అయిన సమయంలో వసూళ్లు ఎలా ఉంటాయి అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాధారణంగానే హాలీవుడ్ సినిమాలకు ఇండియాలో మంచి ఆధరణ ఉంటుంది. కనుక ఇంటర్ స్టెల్లర్‌కి సైతం మంచి స్పందన దక్కే అవకాశాలు ఉన్నాయి.






# నాగ చైతన్య తో అలా పరిచయం అయింది – హీరోయిన్ శోభితా సీక్రెట్ రివీల్

టాలీవుడ్ హీరో నాగచైతన్య నటి శోభిత దూళిపాళ్ల ఇటీవల మూడుముళ్ల బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోలో డిసెంబర్ 4న అతి కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో శోభిత మెడలో నాగచైతన్య మూడు ముళ్ళు వేశారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫోటోలు వీడియోలు నెట్ లో తెగ వైరల్ అవుతున్నాయి. పెళ్లయిన తర్వాత తొలిసారి హీరోయిన్ శోభిత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పలు షాకింగ్ విషయాలను బయటపెట్టింది.

తెలుగు అమ్మాయి అయినా ఫ్యాషన్ కెరీర్ పై మక్కువతో తొలుత మోడల్ గా తన కెరీర్ ప్రారంభించింది. పలు ప్రముఖ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించింది. ఈ తరుణంలో మంచి పాపులారిటీ సంపాదించుకున్న ఈ అమ్మడు. ఆ తర్వాత నటనపై ఆసక్తితో బాలీవుడ్ లో అడుగు పెట్టింది.

వరుస సినిమా అవకాశాలను అందుకుంటూ తన ప్రతిభను చాటుకుంది.

ఈ క్రమంలో హిందీ తెలుగు తమిళం వంటి సినిమాలలో నటించి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సాధించుకుంది. ఇదిలా ఉంటే హీరోయిన్ సమంతతో విడాకులు అనంతరం నాగచైతన్యకు శోభిత పరిచయమైంది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. వీరి ప్రేమ బంధానికి ఇరువురు కుటుంబాలు సమ్మతించడంతో ఆగస్ట్ 8 న రహస్యంగా ఎంగేజ్మెంట్ చేశారు. అనంతరం సోషల్ మీడియాలో ఫోటోలు విడుదల చేసి.. సిని లవర్స్ కు షాక్ ఇచ్చారు. తాజాగా మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు నూతన జీవితంలోకి అడుగు పెట్టారు.

తాజాగా శోభిత ధూళిపాళ్ల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మొదటిసారిగా 2018లో నాగార్జున గారి ఇంటికి వెళ్లానని, 2022 ఏప్రిల్ లో నాగచైతన్యతో తనకు పరిచయం ఏర్పడిందని చెప్పుకొచ్చింది. అలా తనని ఇన్‌స్టాగ్రామ్ లో ఫాలో అవుతున్నానని చెప్పారు.

నాకు ఫుడ్ అంటే చాలా ఇష్టం. మేమిద్దరం ఎక్కువగా ఫుడ్ గురించే మాట్లాడుకునేవాళ్లం. ఈ సమయంలో నన్ను ఎక్కువగా తెలుగులో మాట్లాడమని నాగ చైతన్య అనే వాడు. అలా తరుచుగా మాట్లాడటం వల్ల ఇద్దరి బంధం మరింత బలపడిందని చెప్పుకొచ్చారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.